సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు బుధవారం 30-8-2017

- సింగపూర్‌లో క్రికెట్ బుకీల చక్కర్లు
- పసుపు దొంగలూ విమానమెక్కి పలాయనం
- టీడీపీ పెద్దల సహకారంతోనే విదేశాలకు

జిల్లాలో మైనింగ్ మాఫియా ఆడిందే ఆటగా మారింది. జిల్లాలో విస్తారంగా లభించే మైకా, సిలికా ఖనిజాలను వెలికి తీసేందుకు అనుమతులు ఒక చోట తీసుకుని.. తవ్వకాలు మరోచోట చేస్తున్నారు. చాలాచోట్ల అనధికారిక గనులూ నడుస్తున్నాయి.



ఉల్లంఘనులు

27 అనుమతి పొందిన మైకా గనులు	17 లీజు కాల పరిమితి ముగిసినవి
72 సిలికా గనులు	15 అనధికారిక క్వారీలు

నెల్లూరు (సెంట్రల్) :

జిల్లాలో ఆదాయం వచ్చే ఏ వనరునూ అధికార పార్టీ నేతలు వదలటం లేదు. ప్రకృతి సంపదను చేజిక్కించుకుని.. నిబంధనలకు పాతరేసి మరీ దందా నడిపిస్తున్నారు. అపార ఖనిజ సంపదను కాజేస్తూ ఖజానాకు గండికొడుతున్నారు. జిల్లాకు చెందిన ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే, మరో మాజీ ఎమ్మెల్యే కలిసి మైనింగ్ మాఫియా నడిపిస్తున్నారనే ఆరోపణలు

- మిగతా 2లో..



ఇక్కడ బెట్టింగ్.. విదేశాల్లో సిట్టింగ్

సాక్షి ప్రతినిధి, నెల్లూరు :

క్రికెట్ బెట్టింగ్.. పసుపు కుంభకోణం కేసుల్లో నిందితులుగా ఉన్న టీడీపీ నేతలు విమానాలపై పలాయనం చిత్తగించారు. విదేశాల్లో హాయిగా చక్కర్లు కొడుతున్నారు. వీరిలో కొందరు క్రికెట్ బుకీలుగా వ్యవహరించి రూ.కోట్లు గడిస్తే.. మరికొందరు నాసిరకం పసుపును మార్క్‌ఫెడ్‌కు అంటగట్టి ఖజానాకు పంగనామాలు పెట్టారు. వీరందరిపైనా చీటింగ్, క్రిమినల్ కేసులు నమోదు కావడంతో పరారయ్యారు. అటు పసుపు కేసులోనూ.. ఇటు క్రికెట్ బెట్టింగ్ కేసులోనూ నిందితులుగా ఉన్న అధికార పార్టీ నేతలే పరారీలో ఉండటం గమనార్హం. కేసులు నమోదు కాగానే రకరకాలుగా

- మిగతా 2లో..







ఉల్లంఘనులు

▶మొదటి పేజీ తరువాయి
వినిపిస్తున్నాయి.

లీజు గడువు ముగిసినా..

సైదాపురం మండలంలో పలుచోట్ల 15 ఎకరాల్లో మైకా ఖనిజం తవ్వకాలకు గనుల శాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. వీటికి లీజు కాల పరిమితి 2014లోనే ముగిసినా అక్కడ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇదే మండలంలోని మరోచోట లీజు గడువు 2015 సంవత్సరాంతంతో ముగిసినా అక్కడా తవ్వకాలను కొనసాగిస్తున్నారు. పొదలకూరు మండలంలో మరో రెండుచోట్ల కూడా ఇదే పరిస్థితి. వెంకటగిరి నియోజకవర్గంలో ఈ తంతును అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే ప్రత్యక్షంగా నడిపిస్తున్నారనే ప్రచారం ఉంది. పొదలకూరు మండల పరిధిలో ఒక మంత్రి అండదండలతో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు సాగుతున్నాయని చెబుతున్నారు. తవ్వకాలను అడ్డుకునేందుకు అధికారులు వెళితే.. నేరుగా మంత్రి ఫోన్ చేసి మరీ వారికి ముచ్చెమటలు పట్టిస్తున్నట్టు సమాచారం.

అనుమతులు అంతంత.. దోచేస్తున్నారు అంతా

జిల్లాలో లభించే మైకా, సిలికా ఖనిజాలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రధానంగా గూడూరు డివిజన్ పరిధిలోని కోట, చిల్లకూరు ప్రాంతాల్లో సిలికా గనులు విస్తరించి ఉన్నాయి. ఇక్కడ గోరంత అనుమతులు తీసుకుని కొండల్ని పిండి చేసేస్తున్నారు. వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. చాలాచోట్ల నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు చేస్తూ ఖనిజాలను వెలికి తీస్తున్నారు. బ్లాసింగ్ కార్యకలాపాల వల్ల ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గనుల ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అక్రమ తవ్వకాలు జరిపి విలువైన ఖనిజ సంపదను తమిళనాడు మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కోట, చిల్లకూరు మండలాల్లో దాదాపు 72 సిలికా గనులకు అనుమతులు ఉన్నాయి. అయితే, అనుమతి తీసుకున్న ప్రాంతంలో కాకుండా మరోచోట అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.


సైదాపురంలో తెల్లరాయి క్వారీ

ఇక్కడ బెట్టింగ్.. విదేశాల్లో సిట్టింగ్

▶మొదటి పేజీ తరువాయి
సిఫార్సులు చేయించి.. చివరకు సీఎం క్యాంపు కార్యాలయం నుంచి సైతం పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఇవేవీ సాధ్యం కాకపోవడంతో దేశం విడిచి పారిపోయారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ముగ్గురు, పసుపు కేసులో 12 మంది నెల రోజులుగా పరారీలో ఉన్న విషయం విదితమే. అధికార పార్టీ ప్రజాప్రతినిధి సూచనలతో వీరంతా పలాయనం చిత్తగించినట్టు భోగట్టా.

10 రోజులుగా సింగపూర్‌లోనే..

క్రికెట్ బెట్టింగ్ కేసులో నిందితుడైన మాజీ కౌన్సిలర్ దువ్వూరు శరత్‌చంద్ర అలియాస్ చర, అతని కుమారుడు, టీడీపీ చోటానేత బాలకృష్ణనాయుడు పరారీలోనే ఉన్నారు. పోలీసులు దాదాపు 25 రోజులుగా వీరి ఆచూకీ కోసం అన్వేషిస్తున్నారు. వారి బంధువులు, సన్నిహితుల కదలికలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో శరత్‌చంద్ర 10 రోజులుగా సింగపూర్‌లో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. వారిని నెల్లూరుకు రప్పించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. మరో నేత బాలకృష్ణనాయుడు కొంతకాలం ఇతర రాష్ట్రాల్లో తిరిగినట్టు నిర్ధారించారు. శరత్‌చంద్ర, అతని కుమారుడు, బాలకృష్ణనాయుడులను అరెస్ట్ చేస్తే బెట్టింగ్ కేసు దాదాపుగా ముగుస్తుంది. మొత్తం మీద బెట్టింగ్ వ్యవహారంలో ఇప్పటికే 230 మందిని అరెస్ట్ చేశారు. మరో 200 మందికిపైగా పంటర్లు దశలవారీగా అరెస్ట్ చేయనున్నారు.

వీళ్లూ విదేశాలకే..

జిల్లాలో మరో కీలక కేసుగా ఉన్న పసుపు కుంభకోణంలోనూ అధికార పార్టీ నేతలు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ముఖ్య అనుచరులు పసుపు కుంభకోణంలో రూ.కోట్లు బొక్కినట్టు రూఢీ అయ్యింది. ఈ వ్యవహారంలో రెవెన్యూ ఉద్యోగులు, మార్క్‌ఫెడ్ అధికారులపై చర్యలు చేపట్టి.. కొందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి అరెస్ట్ చేయించారు. ఇదే వ్యవహారంలో టీడీపీ నేతలపైనా కేసులు నమోదయ్యాయి. దీంతో ఎమ్మెల్యే రామారావు తన అనుచరులను కాపాడుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నించారు. జిల్లా మంత్రి మొదలుకొని సీఎం పేషీ వరకు పలువురితో కలెక్టర్, ఎస్పీపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. ఇవేవీ ఫలించకపోవడం, పోలీసులు సీరియస్‌గా వ్యవహరించడంతో తన అనుచరులందరినీ అజ్ఞాతంలోకి పంపేశారు. ప్రధానంగా దుత్తలూరు ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్ర మధుసూదన్‌రావు, ప్రస్తుత మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చాగంటి రాజశేఖర్‌తోపాటు మరో 9 మంది పరారీలో ఉన్నారు. వీరంతా బెంగళూరు, మహారాష్ట్రలో కొద్ది రోజులపాటు తిరిగి విదేశాలకు పరారైనట్టు పోలీసులు నిర్ధారించారు. వీరి ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

సెప్టెంబర్ 4న చలో కలెక్టరేట్

వెంకటగిరి: జిల్లాలోని సన్న, చిన్నకారు రైతులు, రైతు కూలీలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 4న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు డి.వెంకటస్వామి తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నిర్మించిన కండలేరు, తెలుగు గంగ ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోయిన పేదలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. డక్కిలి మండలం ఆల్లూరుపాడు గ్రామం వద్ద నిర్మించనున్న రిజర్వాయర్ వల్ల భూములు కోల్పోయే పేదలకు ప్రత్యామ్నాయ భూములను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా సన్న, చిన్నకారు రైతులు, రైతు కూలీలు వ్యవసాయానికి దూరమయ్యే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం మూడు పంటలు పండే భూములను లాక్కోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం సాగులో బహుళజాతి సంస్థల పెత్తనానికి తెరలేపనుందని విమర్శించారు. పంటలకు సాగు ఖర్చుకు అదనంగా రెండున్నర రెట్లు గిట్టుబాటు ధర కల్పించడానికి పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి పి.గోపి, నాయకులు కోటయ్య, డి.క్రిష్టయ్య పాల్గొన్నారు.

ప్రయోగం ఫలించాలని చెంగాళమ్మకు పూజ


శివన్‌ను ఆలయ మర్యాదలతో సత్కరిస్తున్న పాలకవర్గం

సూళ్లూరుపేట : సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి గురువారం చేపట్టనున్న పీఎస్ఎల్‌వీ సీ–39 ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ త్రివేంద్రంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె.శివన్ సూళ్లూరుపేటలో చెంగాళమ్మకు మంగళవారం పూజలు నిర్వహించారు. ప్రయోగంలో పాల్గొనేందుకు కేరళ నుంచి శ్రీహరికోటకు బయలుదేరిన ఆయన మార్గమధ్యంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు చిలక యుగంధర్ యాదవ్, ఆకుతోట రమేష్, పులుగు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీఎల్ ఏడీఏగా అనసూయ

నెల్లూరు రూరల్ : వ్యవసాయ శాఖ భూసార పరీక్షల కేంద్రం (ఎస్టీఎల్) సహాయ సంచాలకులుగా పి.అనసూయను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక వ్యవసాయ శాఖ జేడీ కార్యాలయం సమీపంలోని భూసార పరీక్షల కేంద్రంలో మంగళవారం ఆమె విధుల్లో చేరారు. గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లో ఫెర్టిలైజర్ క్రోడింగ్ సెంటర్‌లో వ్యవసాయాధికారిగా విధులు నిర్వహిస్తున్న అనసూయకు ఏడీఏగా పదోన్నతి కల్పించి నెల్లూరు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 66 వేల మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED PHYSICS FACULTY
A reputed Engineering College located at Kavali required Physics faculty immediately. Salary as per the Norms.
Contact: 9949984685 9490373988

డ్రైవర్లు కావలెను
నెల్లూరు లోని ప్రముఖ విద్యా సంస్థకు డ్రైవర్లు కావలెను.
Ph: 9248748101

WANTED TEACHERS
for the following Subjects
•Primary Std.
•MOTHER 1st Class Teacher, MATHS & SOCIAL TEACHERS
•High School Std.
•PHYSICS, BIOLOGY, SOCIAL & TELUGU Cum SANSKRIT (2 years teaching Exp.)
•Asst. TEACHERS (for Primary & High School Std.)
Contact: 8801645498, 8074105079, 92464 33550



అత్యాచారం కేసులో నిందితుల అరెస్ట్

నాయుడుపేటటౌన్: సభ్య సమాజం సిగ్గు పడేలా మైనర్ బాలికపై తరచూ అత్యాచారానికి పాల్పడిన కేసులో బాధితురాలి కన్న తండ్రితో పాటు మరో ముగ్గురిని మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ రత్తయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో నిందితులను హాజరు పరిచి వివరాలను వెల్లడించారు. నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన జడల అంకయ్యకు ఓజిలి మండలం కుందాంకు చెందిన సుబ్బమ్మతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. కాగా ఏడేళ్ల క్రితం వారి మధ్య వివాదాలు చెలరేగడంతో విడిపోయారు. అయితే సుబ్బమ్మ కుమార్తెను తండ్రి వద్దే వదిలి కుమారుడిని తీసుకుని పుట్టింటికి వచ్చేసింది. ఈ క్రమంలో మేనకూరులో నివాసం ఉంటున్న అంకయ్య కుమార్తె (13) 20 రోజుల కిందట కుందాంలో ఉంటున్న తల్లి సుబ్బమ్మ వద్దకు వెళ్లి


వివరాలను వెల్లడిస్తున్న సీఐ రత్తయ్య

తనపై జరిగిన అఘాయిత్యాన్ని గురించి వివరించింది. తనపై తండ్రితో పాటు అదే గ్రామానికి చెందిన పెదనాన్న కొడుకు జడల విష్ణు, స్వయానా అక్క భర్త అయిన ఈగా శీను, అలాగే గ్రామానికి చెందిన బండి శీనులు తరచూ లైంగిక దాడికి పాల్పడే వారని తెలిపింది. అనంతరం బాధితురాలికి తల్లి సుబ్బమ్మ ఓజిలి మండలంలోని వజ్జావారిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించగా వారు ఆమె గర్భం దాల్చినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో మరిన్ని పరీక్షలు నిర్వహించేందుకు నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకురాగా అక్కడి వైద్యులు బాలిక గర్భం దాల్చినట్లు నిర్ధారించారు. ఈ క్రమంలో తల్లి సుబ్బమ్మ, ఐసీడీఎస్ అధికారులు బాలిక తండ్రితో పాటు మరో ముగ్గురు నిందితులపై ఈ నెల 23న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. కాగా నిందితులు నలుగురు మంగళవారం ఉదయం స్థానిక ఆర్టీసీ బస్టాండులో ఉన్నట్లు సమాచారం అందడంతో సీఐతో పాటు ఎస్సై రవినాయక్, ఐడీ పార్టీ పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. నిందితులను స్థానిక కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా వారిని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై, ఏఎస్సై శంకర్‌రాజు, హెడ్ కానిస్టేబుళ్లు షేక్ సాబ్జన్, షేక్ కరీం సాహెబ్, కానిస్టేబుళ్లు కేపీ నరసయ్య, టీ మనోహర్, వై విజయకుమార్, హోంగార్డు దార వెంకీలను సీఐ అభినందించారు.

రూ.13.30 లక్షల జరిమానా

కలువాయి : మండలంలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదికలో క్షేత్రసహాయకులు, సీనియర్‌మేట్‌లు, సిబ్బందికి రూ.13.30 లక్షలు జరిమానా విధించారు. కలువాయిలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మొత్త 20 పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం కింద జరిగిన పనులపై తనిఖీ బృందాలు ఇచ్చిన నివేదిక, వారి విచారణలో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై అధికారులు విచారణ జరిపారు. మండలంలో మొత్తం రూ.5.40 కోట్ల మేర పనులు జరిగాయి. ఫాంపాండ్ల నిర్మాణం పనులు యంత్రాలతో చేసినట్లు సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించాయి. మండలంలో ఫాంపాండ్ల నిర్మాణం జరిగిన అన్ని పంచాయతీల్లో ఎన్‌ఆర్ ఈజీఎస్ శాఖకు రూ.10 లక్షలు, అటవీశాఖకు రూ. 3.30 లక్షలు జరిమానా విధించారు. డ్వామా అదనపు పీడీ నాసర్‌రెడ్డి, డీవీఓ శ్రీనివాసులురెడ్డి, వెంకటగిరి ఏపీడీ శ్రీనివాసులు, క్వాలిటీ డీఈ సురేష్‌బాబు, కలువాయి ఎంపీడీఓ మాణిక్యం, జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విగ్రహ ఊరేగింపులో వివాదం

నాయుడుపేటటౌన్: వినాయక విగ్రహం ఊరేగింపులో రంగులు చల్లుకుంటున్న సమయంలో వివాదం జరిగిన ఘటన మండలంలోని పండ్లూరులో ఈ నెల 27న చోటు చేసుకుంది. ఈ నెల 27న పండ్లూరులో వినాయక విగ్రహం ఊరేగింపు జరుగుతున్న సమయంలో గ్రామానికి చెందిన కోటా రమేష్, సుంకర పోలయ్య, కోటా రవి, మేరిగ కస్తురయ్యలు రంగులు చల్లుకుంటుండగా దళిత కాలనీకి చెందిన మొటిమి లక్ష్మీ రంగులు తనపై వెయ్యొద్దని వారిని వారించారు. దీంతో వారు ఆమెను కులం పేరతో దూషించడంతో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

గూడూరు: చెక్‌బౌన్స్ కేసులో బాధితుడికి కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించింది. కోట మండలం మద్దాలికి చెందిన హరిక్రిష్ణ 2013లో శ్రీరాం చిట్స్‌లో రుణం తీసుకున్నాడు. అనంతరం బాకీ చెల్లింపునకు చెక్ ఇవ్వగా బౌన్స్ అయింది. ఈ కేసు విషయమై విచారణ జరిపిన గూడూరు ప్రిన్సిపల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ జయలక్ష్మీ మంగళవారం శిక్షను ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చారు.

లారీ చక్రాల కింద నలిగిన ప్రాణం

బుచ్చిరెడ్డిపాళెం(కోవూరు): బైక్‌పై వెళ్తున్న వ్యక్తి లారీ కింద పడి మృతిచెందిన ఘటన పట్టణంలోని ముంబయి జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. నెల్లూరులోని బీవీనగర్‌కు చెందిన యర్రకోట మస్తానయ్య(59) సంగం మండలం సిద్దీపురం పశు వైద్యశాలలో సహాయకునిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం నెల్లూరు నుంచి బైక్‌పై సంగంకు వెళుతూ బుచ్చిరెడ్డిపాళెంలో సహోద్యోగి ఏగూరు కోటేశ్వరావును కూడా ఎక్కించుకున్నారు. కాగా పట్టణంలోని రాజ్‌కిషోర్ థియేటర్ వద్దకు రాగానే ఓ వ్యక్తిని తప్పించే క్రమంలో బైక్ అదుపు తప్పడంతో మస్తానయ్య అటుగా వస్తున్న లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందారు. అయితే


లారీ కింద పడి మృతిచెందిన మస్తానయ్య

ప్రమాదంలో వెనుక కూర్చున్న కోటేశ్వరరావు ఎలాంటి గాయాలు కాలేదు. కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

తోటపల్లిగూడూరు(సర్వేపల్లి): ఇటీవల తోటపల్లిగూడూరు మండలం మహాలక్ష్మీపురంలో జరిగిన హత్యాయత్నం కేసుకు సంబంధించి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. కోడూరు పంచాయతీ మహాలక్ష్మీపురానికి చెందిన పేట మురళీ, నెల్లిపూడి వెంకటేష్, కావలి నాగార్జున్, పేర్నేటి కిరణ్‌కుమార్‌లు ఈ నెల 25న గ్రామంలో పార్టీ చేసుకున్నారు. ఈ క్రమంలో చిన్న విషయమై మురళీకి మిగిలిన వారికి మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో కోపోద్రుక్తులైన వెంకటేష్, నాగార్జున్, కిరణ్‌కుమార్‌లు బీరు బాటిళ్లతో మురళీపై దాడి చేసి గాయపరిచారు. ఘటనలో తీవ్ర గాయాలపాలైన మురళీ అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి, నిందితులు ముగ్గురినీ అరెస్ట్ చేసి, మంగళవారం కోర్టులో హాజరు పరిచారు.

అత్యాచార యత్నంపై కేసు నమోదు

తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాళెంలో గిరిజన మహిళపై జరిగిన అత్యాచార యత్నం ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన ఓ వివాహిత(30)పై తోటపల్లిగూడూరు గమల్లపాళెంకు చెందిన మన్నెం హరి, మన్నెం మధన్‌లు సోమవారం అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో బాధితరాలు అదే రోజు సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుల్ని అదుపులోకి తీసుకుని వారిపై అత్యాచార యత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు.

తడలో మరో సెల్‌ఫోన్ చోరీ

తడ(సూళ్లూరుపేట): తడలో సెల్‌ఫోన్ దొంగలు విజృంభిస్తున్నారు. తాజాగా మంగళవారం తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని నిప్పో పరిశ్రమ సమీపంలో స్థానిక బీఎల్‌పాడుకు చెందిన శివప్రసాద్ ఫోనులో మాట్లాడుకుంటూ వెళ్తున్న సమయంలో ఇద్దరు దొంగలు బైక్‌పై వచ్చి అతని చేతిలోని సెల్‌ఫోన్‌ను లాక్కుని ఉడాయించారు. కాగా ఘటన నుంచి తేరుకున్న బాధితుడు వెంటనే తడ పోలీస్ స్టేషన్ చేరుకుని ఎస్సై వెంకటేశ్వరరావుకి విషయం తెలిపాడు. ఈ క్రమంలో చోరీకి పాల్పడ్డ దొంగలు బైక్‌పై వారి ఎదుటే చెన్నై వైపు వెళ్తుండగా బాధితుడు గుర్తించి ఎస్సైకి చెప్పారు. దీంతో అప్రమత్తమైన ఎస్సై అక్కడే ఉన్న మరో బైక్‌లో దొంగలను వెంబడించేందుకు ప్రయత్నించగా అప్పటికే వారు అదృశ్యమయ్యారు. కాగా సెల్‌ఫోనుతో పాటు ఫోను పౌచ్‌లో ఉంచిన ఏటీఎం కార్డు, రూ.2,500 నగదు కూడా దొంగల పాలైందని బాధితుడు వాపోయారు.

ఆలయంలో హుండీలు చోరీ

వెంకటాచలం(సర్వేపల్లి): వెంకటాచలం మండలంలోని పూడిపర్తిలో ఉన్న నూకాలమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఆలయ అర్చకులు డి.కోటేశ్వరరావు తలుపులకు తాళం వేసి ఇంటికి వెళ్లారు. అనంతరం మంగళవారం ఉదయం 6.30 గంటలకు ఆలయం వద్దకు వెళ్లగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. అనంతరం ఆలయంలోకి వెళ్లి చూడగా లోపల ఉండాల్సిన రెండు హుండీలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు హుండీల్లో సుమారు రూ.20 వేల నగదు ఉండొచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

నాయుడుపేటటౌన్: తమకు తమ పెద్ద వారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ మంగళవారం ఓ ప్రేమ జంట స్థానిక పోలీసులను ఆశ్రయించింది. నాయుడుపేట పట్టణంలోని శెట్టిపల్లివారి వీధికి చెందిన కళత్తూరు జయప్రసాద్ ఏసీ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. ఇతనికి నెల్లూరులోని వేదాయపాళెంకు చెందిన


పోలీస్ స్టేషన్ వద్ద ప్రేమజంట

భారతి అనే యువతితో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య ప్రేమకు దారితీసింది. అయితే వీరి పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో మేజర్లైన వీరిద్దరూ నాయుడుపేటలోని ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తమకు రక్షణ కల్పించాలని కోరారు. కాగా ఈ విషయమై ఇరువురి కుటుంబ సభ్యులకూ పోలీసులు సమాచారం అందించి విచారణ చేస్తున్నారు.

గిరిజనుడి హఠాన్మరణం

ముత్తుకూరు: మండలంలోని నారికేళపల్లి పంచాయతీ గాదెలవాగు ఎస్టీ కాలనీలో సోమవారం రాత్రి ఓ గిరిజనుడు హఠాత్తుగా మృతి చెందాడు. గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న డేగా కొండయ్య(25) గుండెనొప్పి రావడంతో హఠాత్తుగా మృతి చెందాడు. అయితే కొండయ్య విషపు గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నాడని కొందరు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. అయితే ఈ ఘటన పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

అర్ధరాత్రి వరకూ పోలీస్ గ్రీవెన్స్

నెల్లూరు సిటీ: నగరంలో గతంలో ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్‌ను ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే వారు. అయితే అక్కడ అర్జీదారులకు తమ


గ్రీవెన్స్‌కు హాజరైన అర్జీదారులు

సమస్యను అధికారులకు క్లుప్తంగా తెలిపే అవకాశం ఉండేది కాదు. కాగా రామకృష్ణ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రీవెన్స్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. గ్రీవెన్స్‌లో భాగంగా అర్జీదారులందరినీ తన చాంబర్‌కు పిలిపించుకుని వారితో మాట్లాడుతున్నారు. దీంతో బాధితులు తమ సమస్యను పూర్తిగా చెప్పుకోగలిగే అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ఎస్పీ స్వయంగా బుధ, గురు, శుక్రవారాల్లో కూడా గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నారు. కాగా ఈ నెల 28న నిర్వహించిన గ్రీవెన్స్‌లో భాగంగా ఆయన అర్ధరాత్రి 1.15 వరకు కార్యాలయంలోనే ఉన్నారు. ఈ సందర్భంగా దాదాపు 20 మంది అర్జీదారులకు ఆహారం కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విడవలూరు(కోవూరు): విద్యుదాఘాతానికి గురై తాతా శ్రీనివాసులు(40) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అన్నారెడ్డిపాళెంలో మంగళవారం జరిగింది. శ్రీనివాసులు గత కొన్ని రోజులుగా స్థానికంగా ఉన్న రొయ్యల గుంట వద్ద కాపాలాదారుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున రొయ్యల గుంటల కట్టలపై వెళ్తున్న సమయంలో విద్యుత్ వైరు కాలిగి తగిలి, షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఉదయం గుంటల వద్దకు వెళ్లిన స్థానికులు శ్రీనివాసరావు మృతదేహాన్ని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

మనుబోలు(సర్వేపల్లి): ఇంటి స్థలం విషయమై తలెత్తిన వివాదంలో పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని ఇరు వర్గాలు పరస్పరం దాడి చేసుకోవడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మడమనూరులో ఆదివారం రాత్రి జరిగింది. మడమనూరు వడ్డిపాళెంకు చెందిన బండి వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీను, అమరావతి, అనుప్రియ స్థానికంగా ఉండే ఉప్పు కృష్ణయ్య, బండి సాయి, శాంతికుమార్‌లతో ఓ ఇంటి స్థలం విషయమై పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని పరస్పరం దాడి చేసుకున్నారు. ఘటనలో బండి సాయి, ఉప్పు కృష్ణయ్య, బండి వెంకటేశ్వర్లకు గాయాలవగా వీరిని చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా ఇరు వర్గాల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా వీరు గొడవపడగా జూలైలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏఎస్సై సుబ్బారావు తెలిపారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

కావేరి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జీవీ రవివర్మ



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం జి.వి.రవివర్మ

నెల్లూరు(క్రైమ్): భక్తుల సౌకర్యార్థం కావేరి పుష్కరాలకు జిల్లా నుంచి ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసీ నెల్లూరు రీజనల్ మేనేజర్ జి.వి.రవివర్మ తెలిపారు. తన చాంబర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది సెప్టెంబర్ 12 నుంచి తమిళనాడు రాష్ట్రంలోని శ్రీరంగ పట్నంలో కావేరి పుష్కరాలు ప్రారంభమవుతాయన్నారు. పుష్కరాలకు వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీసులను అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. జిల్లాలోని 10 డిపోల నుంచి ప్రయాణికుల రద్దీ మేర మూడు రోజుల ప్యాకేజీపై సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరు నుంచి శ్రీరంగపట్నం రానుపోను 1200 కిలోమీటర్లు ఉందని, సూపర్ లగ్జరీలో సుమారు రూ.2 వేలు, అల్ట్రా డీలక్స్‌కు రూ.1900, ఎక్స్‌ప్రెస్‌కు రూ.1500, పల్లెవెలుగులో రూ.1100 ఛార్జీ ఉంటుందని తెలిపారు. అద్దె ప్రాతిపదికన బస్సులు కావాల్సిన వారు ఆర్టీసీ అధికారులను సంప్రదించాలన్నారు. గరుడ ఏసీ బస్సుకు కిలోమీటరుకు రూ.93, సూపర్‌లగ్జరీకి రూ.49, అల్ట్రా డీలక్స్‌కు రూ.52, సూపర్ ఎక్స్‌ప్రెస్‌కు రూ.52 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే శ్రీరంగ పట్నంతోపాటు వివిధ దేవాలయాల సందర్శనకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతానికి కాణిపాకం, గోల్డన్ టెంపుల్, అరుణాచలం మీదుగా శ్రీరంగపట్నంకు వెళ్లి కంచి, తిరుత్తణి, రేణిగుంట మీదుగా నెల్లూరుకు చేరేలా రూట్‌మ్యాప్ తయారు చేశామన్నారు. ప్రయాణికులు కోరితే మరిన్ని దేవాలయాలు సందర్శించేలా ప్యాకేజీలు రూపొందిస్తామని, దానికి అదనంగా చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కావేరి పుష్కరాలకు వెళ్లే భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఆయా డిపోల మేనేజర్లను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో సీటీఎం సత్యనారాయణ, నెల్లూరు ఒన్ డిపో మేనేజర్ శీనయ్య పాల్గొన్నారు.

జిల్లాలో సరాసరి వర్షపాతం 14.6 మి.మీ.

అత్యధికంగా పొదలకూరులో 40 మి.మీ.

నెల్లూరు(అర్బన్): జిల్లాలో సోమవారం నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు కురిసిన సరాసరి వర్షపాతం 14.6 మి.మీ.గా నమోదైంది. అత్యధికంగా పొదలకూరు మండలంలో 40 మి.మీ. వర్షం కురిసింది. అత్యల్పంగా దొరవారిసత్రంలో ఒక మి.మీ. వర్షపాతం నమోదైంది. తడ, సూళ్లూరుపేట, పెళ్లకూరు మండలాల్లో చినుకు జాడ లేదు. మండలాల వారీగా వర్షపాతం వివరాలు పరిశీలిస్తే..పొదలకూరు 40 మి.మీ., జలదంకి 36.2 మి.మీ., నెల్లూరు 29.2 మి.మీ., కోవూరు 29 మి.మీ., విడవలూరు 28.6 మి.మీ., సంగం 25.4 మి.మీ., ఇందుకూరుపేట 24.6 మి.మీ., వెంకటాచలం 24.2 మి.మీ., కొడవలూరు 23.6 మి.మీ., దగదర్తి 23 మి.మీ., కొండాపురం 22 మి.మీ., బుచ్చిరెడ్డిపాళెం 21.2 మి.మీ., అనంతసాగరం 20.2 మి.మీ., అల్లూరు 20 మి.మీ., కలువాయి, సీతారామపురం, కలిగిరి మండలాల్లో 18.2 మి.మీ., వింజమూరు 17.8 మి.మీ., జలదంకి 17.6 మి.మీ., తోటపల్లిగూడూరు 17.2 మి.మీ., వరికుంటపాడు 16.8 మి.మీ., బాలాయపల్లి 16.8 మి.మీ., బోగోలు 16.2 మి.మీ., చేజర్ల 16.2 మి.మీ., వెంకటగిరి 14.8 మి.మీ., ఏఎస్‌పేట 12.8 మి.మీ., డక్కిలి 12.6 మి.మీ., ఆత్మకూరు 11.2 మి.మీ., సైదాపురం 10.6 మి.మీ., ఉదయగిరి 10 మి.మీ., రాపూరు 9.8 మి.మీ., గూడూరు 9.6 మి.మీ., మర్రిపాడు 6.2 మి.మీ., దుత్తలూరు 6 మి.మీ., మనుబోలు 5.4 మి.మీ., నాయుడుపేట 5.4 మి.మీ., వాకాడు 4.8 మి.మీ., చిట్టమూరు 4.2 మి.మీ., కోట 2.8 మి.మీ., ఓజిలి 2.8 మి.మీ., ముత్తుకూరు 1.8 మి.మీ., చిల్లకూరు 1.2 మి.మీ., దొరవారిసత్రం ఒక మి.మీ. వర్షపాతం నమోదైంది.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 33.4°/ కనిష్టం: 25.0°

నేడు
వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 25 సీ.

గురువారం
గాలులు వీచే అవకాశం.
ఉదయంగా ఆహ్లాదకరంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 26 సీ.

శుక్రవారం
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది
గరిష్టం: 33 సీ, కనిష్టం: 26 సీ

నవంబరు 5న ఎన్‌టీఎస్‌ఈ పరీక్ష

నెల్లూరు(టౌన్): నేషనల్ టాలెంట్ సెర్చ్ మొదటి లెవల్ పరీక్ష నవంబర్ 5న జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017–18 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని గుర్తింపు పొందిన విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈల నుంచి గుర్తింపు పొందిన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. సెప్టెంబర్ 18 లోపు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకుని 20వ తేదీ లోపు చలనా చెల్లించాలని తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్స్, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, చలనాలను సంబంధిత ప్రిన్సిపాల్స్ 22వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. పరీక్ష రుసుం రూ.200 అని, వివరాలకు www.breap.org వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు– 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ :
– సహస్రకలశాభిషేకం

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,082
22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,854
వెండి కిలో రూ.41,200
వెండి గ్రాము రిటైల్ ధర రూ.43.10

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 102
లేయర్	₹ 82
బ్రాయిలర్ చికెన్	₹166
స్కిన్‌లెస్ చికెన్	₹ 196
లేయర్ చికెన్	₹ 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	2000	3500	1000
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.2°/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
సిటీ - 99492 63138
సెంట్రల్ - 80088 95007
పొగతోట - 94415 23048
స్టోన్‌హౌస్‌పేట- 93471 06165
బృందావనం - 90303 48021
క్రైమ్ - 94939 49370



ఆధ్యాత్మిక ఆనందమే నిజమైన ఆనందం



ఇస్కాన్ మందిరంలో అభిషేకం చేస్తున్న దృశ్యం



పాల్గొన్న భక్తులు

- ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవస్వామి
- భక్తిశ్రద్ధలతో శ్రీరాధాష్టమి వేడుకలు

నెల్లూరు(బృందావనం) : ఆధ్యాత్మిక ఆనందంతోనే నిజమైన ఆనందం పొందగలరని నెల్లూరు ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవ స్వామి అన్నారు. మినీబైపాస్‌రోడ్డులోని ఇస్కాన్ మందిరంలో మంగళవారం శ్రీరాధాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపన్యసించారు. భౌతిక ఆనందం భ్రాంతిమయమన్నారు. భగవన్నామస్మరణ ద్వారా భ్రాంతి నుంచి బయటపడగలమని చెప్పారు. హరేకృష్ణ మహామంత్రం, రాధాకృష్ణుల మంత్రం బీజమంత్రంగా వివరించారు. ఆది పురుషుడైన శ్రీకృష్ణపరమాత్ముడు రామ, నరసింహ, విష్ణుమూర్తి అవతారాలుగా, రాధారాణిని ఆనందాన్ని అందించే హ్లాదినిశక్తిగా వివరించారు. భగవన్నామస్మరణ ద్వారా భ్రాంతి నుంచి బయటపడాలన్న సంకల్పంతో ఇస్కాన్ వ్యవస్థాపకులు శ్రీలప్రభుపాదులవారు ప్రపంచమంతా గీత–కృష్ణ మంత్రాన్ని ప్రచారం చేశారన్నారు. మందిరంలో కొలువైన శ్రీకృష్ణబలరామసుభద్ర, రాధాకృష్ణులకు విశేష అలంకరణ, అభిషేకాలు, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం రాధాకృష్ణులకు చప్పన్‌భోగ్ నివేదనచేశారు. ప్రసాదం, అన్నప్రసాదం ఉభయకర్తలుగా గంటారమణయ్య, వెంకటరెడ్డి, తులసమ్మ వ్యవహరించారు.

సిటీ నియోజకవర్గ నవరత్నాల సభ నేడు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబంధించిన నవరత్నాల సభ బుధవారం జరుగుతుందని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయమహల్‌గేట్ వద్ద గల ఎంసీఎస్ కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

రేపు 'రూరల్' నవరత్నాల సభ

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నవరత్నాల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

నెల్లూరు(సెంట్రల్) : నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన నవరత్నాల సభ ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని రూరల్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలను ప్రజలలోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. 31న నగరంలోని మినీబైపాస్ రోడ్డులో ఉన్న జీపీఆర్ కల్యాణమండపంలో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయకుమార్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. బూత్ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సభకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

- కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు



మూడో డివిజన్‌లో పర్యటిస్తున్న కమిషనర్

నెల్లూరు(పొగతోట) :

నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు అన్నారు. మంగళవారం స్థానిక మూడో డివిజన్‌లోని ఎన్‌వీ గార్డెన్, ప్రశాంత్‌నగర్, వెంగళ్‌రెడ్డినగర్‌లో కమిషనర్ పర్యటించి డ్రైనేజీ కాలువలు, ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షపునీరు, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. మురుగునీరు ప్రవహించేలా పుడికతీత పనులు తదితర వాటిపై దృష్టి సారించామన్నారు. ప్రశాంత్‌నగర్‌లో ఆక్రమణలకు గురైన వాటిని గుర్తించి తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ పి. శైలజ, ఈఈ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోరా!

- వైద్యాధికారులపై జీజీహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆగ్రహం



వికలాంగుల సర్టిఫికెట్స్ పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న చైర్మన్

నెల్లూరు(బారకాసు) : వినికిడిని పరీక్షించే వైద్య పరికరాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు రూ.2 లక్షలు మంజూరుచేసినా సంబంధిత వైద్యాధికారులు పట్టించుకోరా అని జీజీహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆస్పత్రిలోని సదరన్ క్యాంపులో వికలాంగులకు అందించే ధ్రువీకరణ పత్రాల ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సహాయ, సహకారాలు అందిస్తుంటే వైద్యాధికారులు ఎందుకు నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తారని ప్రశ్నించారు. ఇది మంచి పద్ధతి కాదని, విధులను సక్రమంగా నిర్వర్తించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. వినికిడి పరీక్షించే వైద్య పరికరాన్ని కొనుగోలు చేయని వారికి, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరులో నిర్లక్ష్యం వహిస్తున్న ఏడీకి నోటీసులు జారీ చేయాలని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మశ్రీకి సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కళారాణి, ఆర్థోపెడిక్ డాక్టర్ మస్తాన్‌బాషా, ఫిజియోథెరపిస్ట్ వినయ్, కమిటీ సభ్యురాలు బీవీ లక్ష్మి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

నెల్లూరు సిటీ : జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నెల్లూరు పవన్‌కల్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మూలాపేటలోని రామయ్యబడిలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. జనసేన కో–ఆర్డినేటర్ టోనీ, భానుప్రకాష్, రమేష్, భీమారావు, కిరణ్, ఉపాధ్యాయులు వేదమూర్తి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న యోగాపై అవగాహన సదస్సు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : నగరంలోని మినీబైపాస్ రోడ్డులో ఉన్న పద్మావతి కల్యాణ మండపంలో సెప్టెంబర్ 2వ తేదీన యోగాపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యోగా మాస్టర్ ములుమూడి ప్రభాకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మెరిడియన్ కోర్సు, కోర్సుల సాధన, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వివరాలకు 8985271577 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

అధ్యాపకుడికి జాతీయ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న వేణు

నెల్లూరు(టౌన్) : స్థానిక వీఆర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న గంధం వేణుకు శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం చిత్తూరులో లలిత కళాసాగర్ సాహితి సంస్థ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా వేణుకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మర్రిపూడి దేవేంద్ర మాజీ ఉపకులపతి అరుణాచలం, మద్రాసు విశ్వవిద్యాలయం సంచాలకులు సంపత్ కుమార్ పురస్కారాన్ని అందజేశారు. వేణును వీఆర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన గూడూరు ఎమ్మెల్యే

నెల్లూరు(దర్గామిట్ట) : గూడూరు నియోజకవర్గంలో గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ కలెక్టర్ ముత్యాలరాజును కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పక్కాగృహాలకు త్వరితగతిన పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ అబ్దుల్ అజీజ్ ఉన్నారు.

మరికొన్ని జోన్ వార్తలు 12లో

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టివీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
షఫి
99516 02881

సెప్టెంబర్ 5 నుంచి ఆశాల సమ్మె



మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

నెల్లూరు(సెంట్రల్) : ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో సమ్మె చేస్తున్నట్లు ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ తెలిపారు. నెల్లూరులోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ఆశావర్కర్స్ గ్రామస్థాయిలో ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు. తక్షణమే వారికి కనీస వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వీటితో పాటు ఐదు సంవత్సరాల యూనిఫాం అలవెన్స్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకురాళ్లు విజయలక్ష్మి, క్రిష్ణమ్మ, మణెమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

భార్య, కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ : పిల్లలకు భోజనం పెట్టేందుకు పాఠశాలకు వెళ్లిన తన భార్య, కుమార్తె అదృశ్యమయ్యారని ఓ వ్యక్తి నెల్లూరు మూడో నగర పోలీసులకు మంగళవారం ఫిర్యాదుచేశారు. పోలీసుల వివరాలు మేరకు.. నగరంలోని సంతపేటలో నివాసం ఉంటున్న శ్రీకాంత్, భార్య ప్రియాంకలకు ఏడేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఏడేళ్ల కుమారుడు, ఐదేళ్ల కుమార్తె ఉన్నారు. ఈనెల 26వ తేదీన సంతపేటలోని కామాక్షినగర్‌లోని ఓ స్కూల్‌లో చదువుతున్న కుమారుడు, కుమార్తెకు మధ్యాహ్నం భోజనం పెట్టేందుకు ప్రియాంక వెళ్లింది. భోజనం పెట్టిన తర్వాత ఆమె కుమార్తెను తీసుకుని వెళ్లిపోయింది. దీంతో శ్రీకాంత్ బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

సోమశిల(ఆత్మకూరు) : అనంతసాగరం మండలం సోమశిలలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ యువకుడు మధ్యాహ్నం సమయంలో పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే చికిత్స చేయించేందుకు ఆత్మకూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. కాగా యువకుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిఉంది.

వినాయక నిమజ్జనాల్లో యువకుడి గల్లంతు



వేణుగోపాల్ (ఫైల్)

చిల్లకూరు/వాకాడు(గూడూరు) : వాకాడు మండలం తూపిలిపాళెం బీచ్‌లో గత ఐదురోజులుగా జరుగుతున్న వినాయక నిమజ్జనాల్లో భాగంగా మంగళవారం ఓ యువకుడు సముద్రంలో గల్లంతయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. చిల్లకూరు మండలం పున్నపువారిపాళేనికి చెందిన కొత్తపల్లి నాగేశ్వరరావు, సుబ్బమ్మ దంపతుల పెద్ద కుమారుడు వేణుగోపాల్ (23) అరుంధతీయవాడలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు బంధువులతో కలిసి తూపిలిపాళెంకు వెళ్లాడు. విగ్రహాన్ని నిమజ్జనం చేసిన తర్వాత సముద్రంలో మునుగుతున్న వేణుగోపాల్ అలల తాకిడికి లోపలికి వెళ్లిపోయాడు. ఎంతకీ బయటకు రాకపోవడంతో అతడి బంధువులు కేకలు పెట్టారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, గజ ఈతగాళ్లు రక్షించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఆచూకీ తెలియరాలేదని వాకాడు హెడ్ కానిస్టేబుల్ రమణయ్య తెలిపారు. నాగేశ్వరరావు, సుబ్బమ్మలకు ఇద్దరు సంతానం కాగా వారిలో పెద్ద వాడైన వేణుగోపాల్ ఐటీఐ పూర్తిచేసి బూదనం వద్ద ఉన్న పాల పరిశ్రమలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సముద్రంలో తమ కుమారుడు గల్లంతయ్యాడని సమాచారం అందడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నెల్లూరు(వేదాయపాళెం) : కుటుంబకలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి ఆత్మహత్యానికి పాలడ్ప మహిళ మృతిచెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. సౌత్‌మోపూరుకు చెందిన రాపూరు లత అలియాజ్ విజయమ్మ (30)కు భర్త గిరిబాబుకు తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో ఆమె ఈనెల 27వ తేదీన పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నెల్లూరులోని రామచంద్రారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రవాణాలో టార్చర్

- ఉద్యోగులపై ఏజెంట్ల కర్ర పెత్తనం
- ఉన్నతాధికారి అండదండలు ఉండటమే కారణం
- మూకుమ్మడి సెలవు యోచనలో అధికారులు, ఉద్యోగులు
- రవాణా శాఖలో కలకలం

రవాణా శాఖలో ఉద్యోగం చేసేందుకు కొందరు బెంబేలెత్తుతున్నారు. తమను కాదని బయట ఉండే ఏజెంట్లకు కర్ర పెత్తనం అప్పజెప్పారని, దీంతో వారు జులుం ప్రదర్శిస్తున్నారంటూ ఉద్యోగులు ఉన్నతాధికారిపై మండిపడుతున్నారు. మూకుమ్మడిగా సెలవు మీద వెళ్లాలని కొందరు ఉద్యోగులు నిర్ణయించుకున్నారు. ఈమేరకు ఆ శాఖ ఉన్నతాధికారికి నోటీసులిచ్చారు. ఈ అంశం ప్రస్తుతం ఆశాఖలో చర్చనీయాంశంగా మారింది.



రవాణా శాఖ కార్యాలయం

నెల్లూరు(టౌన్) : నెల్లూరుతో పాటు కావలి, గూడూరు, ఆత్మకూరు, సూళ్లూరుపేట ప్రాంతాల్లో రవాణా కార్యాలయాలున్నాయి. ఈశాఖ కమిషనర్‌గా బాలసుబ్రమణ్యం బాధ్యతలు చేపట్టిన తర్వాత అవినీతిపై దృష్టి సారించారు. తొలుత కార్యాలయాల్లోకి, పరిసర ప్రాంతాల్లోకి ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులను అనుమతించకూడదని ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆ శాఖ ద్వారా ప్రజలకు అందజేస్తున్న 80కు పైగా సేవలను ఆన్‌లైన్ చేశారు. అయితే ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులను అటు ఉద్యోగులు, అధికారులతో పాటు ఇటు ఉన్నతాధికారి కూడా పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు. వారి ద్వారా వచ్చిన పనులు చేసి సాయంత్రం అదనపు మొత్తాన్ని వసూళ్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఏజెంట్లు ఉద్యోగులపై బెదిరింపులకు దిగుతున్నారు. ఉన్నతాధికారికి అనుకూలంగా ఉన్న ఏజెంట్లు కార్యాలయంలో బహిరంగంగా తిరుగుతున్నా వారిపై చర్యలు తీసుకోకుండా కావాల్సిన పనులు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఆయన ప్రోద్బలంతోనే నకిలీ ధ్రువీకరణ పత్రాలు తెచ్చి పనులు చేయమంటున్నారని, చేయకపోతే ఎక్కువ డబ్బులు అడుగుతున్నారంటూ ఉన్నతాధికారితో పాటు ఏసీబీ, కమిషనర్, మీడియాకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

ఆయన అండతోనే..

కొంతమంది ఏజెంట్లుకు ఉన్నతాధికారి అండదండలు అందిస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఆయన అండ చూసుకుని నేరుగా కార్యాలయంలోకి వచ్చి పనులు చేయాలని బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా వారికి మద్దతు పలుకుతున్నారని మండిపడుతున్నారు. గతంలో ఆర్టీఓ సంతకం ఫోర్జరీ చేసినా, తప్పుడు ధృవీకరణ పత్రాలు బయట పడినా అవిపెట్టిన ఏజెంట్లపై చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. పైగా మళ్లీ వారినే ప్రోత్సహించి మాపై దాడులకు ఉసిగొల్పుతున్నాడంటూ అధికారులు, ఉద్యోగులు వాపోతున్నారు.

సెలవు పెడుతున్నాం

ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తుల బెదిరింపులు, కార్యాలయంలో వేధింపుల కారణంగా మేం పనిచేయలేమంటూ ఏడుగురు ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇన్‌చార్జి ఆర్టీఓ, ముగ్గురు పరిపాలనాధికారులు, పది మంది గుమస్తాలు 15 రోజుల క్రితం సెలవు నోటీసుపై సంతకాలు చేసి ఉన్నతాధికారికి అందజేశారు. వివిధ హోదాల్లో పనిచేసే 21 మంది ఒకేసారి మూకమ్మడి సెలవు నోటీసు ఇవ్వడంపై కలకలం రేగింది. అయితే లీవు విషయం బయటకు పొక్కకుండా ఉన్నతాధికారి జాగ్రత్త పడ్డారు. రోజురోజుకు కార్యాలయంలో వేధింపులు ఎక్కువ కావడంతో ప్రతిరోజు ముగ్గురు నుంచి నలుగురు అధికారులు, ఉద్యోగుల సెలవులపై ఉంటున్నారు.

నోటీసు ఇవ్వలేదు

సెలవు కావాలని ఎవరూ నోటీసు ఇవ్వలేదు. కావాలనే కొంతమంది ప్రచారం చేస్తున్నారు. ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులకు రవాణా కార్యాలయంలోకి ప్రవేశం లేదు. ఎవరు వచ్చినా చర్యలు తీసుకుంటాం. – శివరాంప్రసాద్, డీటీసీ

అశ్లీల నృత్యాలపై ఎస్పీకి ఫిర్యాదు

పోలీసుల అదుపులో హిజ్రాలు



నృత్యం చేస్తున్న హిజ్రాలు

పొదలకూరు(సర్వేపల్లి) : వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండలంలోని మొగళ్లూరు గ్రామంలో హిజ్రాల చేత అశ్లీల నృత్యాలు చేయిస్తున్నట్టు మంగళవారం జిల్లా ఎస్పీ రామకృష్ణకు గ్రామస్తులు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించారు. వెంటనే అశ్లీల నృత్యాలను నిలిపివేయించి సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాల్సిందిగా పొదలకూరు పోలీసులను ఆదేశించారు. వెంటనే ఎస్సై ఎ.జగత్‌సింగ్ నృత్యాలు చేస్తున్న ఇద్దరు హిజ్రాలను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. డీజే ఏర్పాటు చేసి అర్ధనగ్న నృత్యాలను చేయిస్తుండగానే పోలీసులు వెళ్లి నిలిపివేయించి అశ్లీల నృత్యాలు లేకుండా ఊరేగింపు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు చెప్పారు. మొత్తం నలుగురు హిజ్రాల ద్వారా నృత్య ప్రదర్శన ఏర్పాటుచేయించగా ఇద్దరినే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఇద్దరు గ్రామంలోనే ఉండిపోయి పోలీసులు వెళ్లిపోయిన తర్వాత తిరిగి నృత్యాలు చేయడంతో మళ్లీ ఎస్పీకు వాట్సాప్ ద్వారా కొందరు ఫిర్యాదు చేశారు. ఎస్పీ పొదలకూరు పోలీసులకు సందేశాన్ని పంపినట్లు చేసినట్టు తిరిగి గ్రామస్తులకు సందేశం పంపారు.

గుళికలు తిని మహిళ ఆత్మహత్యాయత్నం

చిల్లకూరు (గూడూరు) : కుటుంబకలహాలతో ఓ గిరిజన మహిళ విషపు గుళికలు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తీర ప్రాంతంలోని అద్దెపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మండలంలోని అద్దెపల్లి గ్రామానికి సమీపంలోని గిరిజనకాలనీలో నివాసం ఉండే మేకల రాగమ్మ అనే మహిళ కుటుంబంలో మనస్పర్థల కారణంగా మంగళవారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుళికలు తిని స్పృహ కోల్పోయింది. ఇది గుర్తించి పక్కింటి వారు గ్రామస్తులకు తెలియజేయడంతో వారు 108కి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది రాగమ్మను గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు.

బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



ఘటనా స్థలంలో బస్సు

సోమశిల(ఆత్మకూరు) : మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వైఎస్సార్ జిల్లా బద్వేల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కలువాయి నుంచి బద్వేల్ వైపు వెళుతోంది. అనంతసాగరంలో జియో నెట్‌వర్క్ వారి ఓఎస్‌డీ లైన్ కోసం రోడ్డు పక్కనే గోతులు తీసి పూడ్చారు. ఈ క్రమంలో బస్సు ఎదురుగా ట్రాక్టర్ వస్తూ తప్పించబోయి రోడ్డు దిగిన బస్సు ఆ గాడిలో ఇరుక్కుపోయింది. దీంతో బస్సు బానెట్ రోడ్డు ఆనుకుంది. బస్సు వాలుతుండటంతో డ్రైవర్ చాకచక్యంగా ప్రయాణికులను దించి వేశాడు.

ఆటో, బైక్‌లను ఢీకొన్న నీటి ట్యాంకర్

- ఇద్దరికి తీవ్ర, నలుగురికి స్వల్పగాయాలు



ఘటనా స్థలంలో నీటి ట్యాంకర్, బైక్‌లు

నెల్లూరు సిటీ : ఓ నీటి ట్యాంకర్ రెండు బైక్‌లను ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర, నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న అనిల్ గార్డెన్స్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం నీటి ట్యాంకర్‌ను వేగంగా నడుపుతున్న డ్రైవర్ తొలుత ఆటోను ఢీకొట్టాడు. ఈ క్రమంలో అదుపుతప్పి మరో రెండు బైక్‌లపైకి దూసుకెళ్లాడు. దీంతో ఓ వ్యక్తికి తలకు బలమైన గాయం, మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. నలుగురు వ్యక్తులకు స్వల్పగాయాయ్యాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించింది. నీటి ట్యాంకర్‌ను వేగంగా నడపడం కారణంగానే ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు మండిపడ్డారు. అయితే డ్రైవర్ బ్రేక్‌లు ఫెయిల్ కావడంతోనే వాహనాన్ని అదుపు చేయలేకపోయానని చెబుతున్నాడు. ఈ ఘటన పోలీసులకు ఫిర్యాదు అందలేదు. క్షతగాత్రులు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

నాణ్యత కరువు

నాసిరకంగా పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరు పనులు

ఉదయగిరి: నెల్లూరు, ప్రకాశం సరిహద్దు ప్రాంతమైన వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి ప్రాంతంలో పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరు ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. దీనిద్వారా వరికుంటపాడు, ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లోని 1.5 లక్షల మందికి తాగునీరు, సుమారు 72 వేల ఎకరాలకు సాగునీరందించాల్సి ఉంది. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో మొదటి నుంచి అవినీతి చోటుచేసుకుందనే విమర్శలున్నాయి. నిర్మాణ దశలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ నాణ్యత పాటించలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎంతో ప్రాధాన్యం, ప్రయోజనంగల ఈ ప్రాజెక్ట్ పనుల్లో చోటుచేసుకుంటున్న అవినీతిపై ఈ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జిల్లాలోని ఉదయగిరి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా సాగు, తాగునీరందించాలని సంకల్పించారు. ఇదే సమయంలో నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, అప్పటి ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం వైఎస్సార్‌పై పలుమార్లు ఒత్తిడి తెచ్చారు. దీంతో దివంగత నేత వెలుగొండ ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి నిధులు మంజూరుచేశారు. 2008లో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. ఆయన బతికున్నంత వరకు ప్రాజెక్ట్ పనులు శరవేగంగా ముందుకు సాగాయి. ఆయన మరణంతో పనులు మందకొడిగా సాగుతున్నాయి.


వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి వద్ద కొనసాగుతున్న రిజర్వాయరు పనులు


కొద్దిపాటి వర్షానికే కోసుకుపోయిన రిజర్వాయరు కట్టకు సంబంధించిన మట్టి

వెలుగొండ ప్రాజెక్ట్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయరు పనుల్లో నాణ్యత లోపించింది. మట్టి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో కట్ట మట్టి జారిపోతోంది. వందల ఏళ్లపాటు ఉండాల్సిన ఈ ప్రాజెక్ట్ ప్రారంభానికి నోచుకోక ముందే పైవిధంగా జరగటంతో ఆయకట్టు రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది.

లోపించిన నాణ్యత

వందల ఏళ్లపాటు మన్నాల్సిన ప్రాజెక్ట్ ప్రారంభ దశలోనే నిర్మాణలోపంలో డొల్లతనం బయటపడుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపించిన కారణంగా కాంట్రాక్టరు ఇష్టానుసారంగా పనులు చేస్తూ నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేస్తున్నారు. కట్ట నిర్మాణంలోనూ నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం కట్టకు సంబంధించిన మట్టి కొద్దిపాటి వర్షానికే జారిపోయి కోసుకుపోయిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. కట్ట నిర్మాణంలో ప్రతి లేయరు నీటితో తడిపి పటిష్టంగా రోలింగ్ చేయాల్సి ఉంది. ఆ విధంగా చేయడం లేదనే విమర్శలున్నాయి. నాణ్యతగల మట్టిని ఉపయోగించకుండా ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ మట్టిని కట్టకు ఉపయోగించినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. దీంతో కొన్ని రోజులకు కట్ట లీకేజి అయ్యే ప్రమాదం ఉంది. ప్రాజెక్ట్ నిర్మాణ దశలోనే పలువురు రైతులు నాణ్యతపై అధికారులకు ఫిర్యాదు చేయటమే కాకండా కాంట్రాక్టర్‌ను కూడా నిలదీశారు. అయినా పనుల్లో నాణ్యతలో పెద్దగా మార్పు లేదు.

భూసేకరణలోనూ అవకతవకలు

ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన భూసేకరణలోనూ పలు అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రాజెక్ట్ కింద ముంపునకు గురయ్యే రైతుల భూములకు పరిహారం చెల్లించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించిన సమయంలో కొంతమంది అధికార పార్టీ నేతలు ప్రభుత్వ భూములకు బినామీ పట్టాలు పొంది పరిహారం కాజేసే ప్రయత్నం చేశారు. దీనిని కొంత మంది రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లటంతో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రిజర్వాయరు పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ముఖద్వారం తెరిపించేందుకు షార్ డైరెక్టర్ సానుకూలం

- తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి ఎంపీ వరప్రసాదరావు

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందిన పులికాట్‌జాలర్లు జీవనోపాధికి శ్రీహరికోట దీవిలోని తెత్తుపేట–పుళింజేరి మధ్య కొత్త ముఖద్వారాన్ని తెరిపించేందుకు షార్ డైరెక్టర్ పీ కున్హికృష్ణన్‌తో చర్చలు జరిపానని, ఆయన సానుకూలంగానే స్పందించారని తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడు మండలాల్లో సుమారు 15 వేల మంది పులికాట్ జాలర్లు సరస్సులో మత్స్యసంపద లేక పస్తులతో కాలం వెళదీస్తున్నారన్నారు. వీరి బాధలు తీరాలంటే కొత్తగా ఒక ముఖద్వారం ఓపెన్ చేస్తే తప్ప మరొక మార్గం లేకపోవడంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వివరించానని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ వారితో సర్వే చేయించారన్నారు. ఆ తరువాత సెంట్రల్ వాటర్ కమిటీ పరిశీలించి కొత్త ముఖద్వారం ఓపెన్ చేసుకోవచ్చునని ఆదేశాలు రావడంతో షార్ డైరెక్టర్‌ను సంప్రదించామని తెలిపారు. వాకాడు మండలంలోని 65 గ్రామాల ప్రజలు రాయదొరువు వద్ద ఉప్పుటేరు దాటుకుని శ్రీహరికోట మీదుగా రాకపోకలు సాగిస్తున్నారని, ఇది శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి భద్రతా సమస్యకు ఇబ్బందిగా ఉండటంతో వారికి ప్రత్యామ్నాయంగా రోడ్డు వేయడానికి ప్రతిపాదించి అంచనాలు వేయించామన్నారు. సుమారు రూ.18 కోట్లు వ్యయం అవుతుందనే విషయాన్ని షార్ డైరెక్టర్‌కు వివరించానని చెప్పారు. సూళ్లూరుపేట పట్టణం నుంచి వచ్చే మురుగునీటిని నిల్వ లేకుండా ట్రీట్‌మెంట్‌ప్లాంట్ ఏర్పాటు చేయించి పులికాట్ సరస్సులోకి వదిలే ఏర్పాటు చేయడానికి కూడా షార్ అధికారులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సూళ్లూరుపేట అభివృద్ధికి ఎంపీ నిధులు నుంచి ఇప్పటికి రూ.55 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు వంకా రామాంజనేయులు, పోకల దుష్యంతయ్య, నత్తం శ్రీనివాసులు, తొండా మణి, పర్వతరెడ్డి జయరామిరెడ్డి ఉన్నారు.

2019లో జగన్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు

నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి


సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పక్కన కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వేదికపై ఎంపీ మేకపాటి తదితరులు

కావలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కావలిలోని ఆర్‌ఎస్సార్ కల్యాణమండపంలో మంగళవారం వైఎస్సార్ సీపీ కావలి నియోజకవర్గ 'నవరత్నాలు' సభ స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మేకపాటి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు నవరత్నాల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నెల్లూరు జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాలకు ప్రభుత్వం ట్రాక్టర్లు ఇచ్చే పథకం కింద 650 మంజూరయ్యాయని తెలిపారు. అదే నంద్యాలలో ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకు కేవలం రెండు మండలాలకే 500 ట్రాక్టర్లు ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తన సొంతూరు ఉన్న నియోజకవర్గంలో గెలవలేక పారిపోయి, బలహీన అభ్యర్థులు ఉండే కుప్పంకు వెళ్లి పోటీ చేసి గెలుస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో నీచమైన గెలుపును అడ్డంపెట్టుకుని టపాసులు కాల్చుకోవడం, స్వీట్లు తినడం సిగ్గుచేటన్నారు. దొంగహామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ పాలన చేస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంపీగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో బీఫారాలు ఇస్తారని, వారిద్దరినీ గెలిపించాలని కోరారు. ఎంపీ రాజమోహన్‌రెడ్డి కేంద్ర మంత్రి అవుతారని చెప్పారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలకు ముఖ్యమంత్రిగా కాకుండా, పచ్చ చొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే ముఖ్యమంత్రిగా ఉంటున్నారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీపై ఆసక్తి ఉన్న వారందరినీ పార్టీలో చేర్చుకుని పార్టీని బలోపేతం చేసుకోవడానికి నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పోలేరమ్మ జాతర తొలి చాటింపు నేడు

- సెప్టెంబర్ 13, 14 తేదీల్లో జాతర

వెంకటగిరి: జిల్లాలోనే ప్రాముఖ్యత కలిగిన వెంకటగిరి పోలేరమ్మ జాతరకు సంబంధించి తొలిచాటింపు బుధవారం అర్ధరాత్రి నిర్వహించనున్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన వెంకటగిరి పోలేరమ్మజాతరలో సంప్రదాయాలకు పెద్దపీట వేయడం ఆనవాయితీ. జాతరకు సంబంధించి తొలిచాటు వేసిన రోజు నుంచి జాతర ముగిసేవరకూ వెంకటగిరిలో శుభకార్యాలు నిర్వహించరు. సెప్టెంబర్ 13, 14 తేదీలో నిర్వహించే జాతరకు సంబంధించి బుధవారం ఉదయం స్థానిక రాజాకుటుంబీకుల నుంచి జాతర నిర్వాహణకు అనుమతి తీసుకుంటారు. అనంతరం రాత్రి స్థానిక కాంపాళెంలోని గాలిగంగుల దేవస్థానం వద్ద పూజలు నిర్వహించి ఆసాదుల తప్పెట్లు మోతలతో సెప్టెంబర్ 13,14 తేదీల్లో పోలేరమ్మ జాతర జరుగుతుందహో.. అంటూ గ్రామప్రధానవీధుల్లో చాటింపు వేయనున్నారు.


వెంకటగిరి పోలేరమ్మతల్లి (ఫైల్)

రెండోచాటు 6న

వినాయకచవితి తరువాత వచ్చే తొలి బుధవారం తొలిచాటు, రెండో బుధవారం రాత్రి రెండో చాటింపు వేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 6న రెండో చాటింపు వేయనున్నారు. 10వ తేదీ నుంచి పట్టణంలో ఘటోత్సవం ప్రారంభమవుతుంది. 13న రాత్రి అమ్మవారి నిలుపు, 14న నిమజ్జనం కార్యక్రమాలతో జాతర ముగుస్తుంది.

13th Death Anniversary
The Memory of the righteous one is blessed. - Pro 10:7
Commemorating the life of a servant of God who, By her life & Service, sought to Glorify him whom, she loved most...

Death Date : 30-8-2004
Late Smt. M. Prameelakumari
Rtd. Head Nurse, Govt. T.B. Hospital, SPSR Nellore.
Husband : Rev. M. Arjun Rao, M.Th., Rtd. Superintendent DMHO office, Nellore
Daughter : M. Swarnalatha, B.Com., B.Ed., MBA, M.A., (Eng)
Son-in-law : G. Raj Kumar Jacob, B.Com., MA., (Eng), M.Ed.,

సిండికేట్‌బ్యాంక్ SyndicateBank
ప్రాంతీయ కార్యాలయము
ప్లాట్ నెం.5, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఏ.కె.నగర్, నెల్లూరు-4. (ఆం.ప్ర.)
Ph: 0861-2326707, 2303042 (Fax)

3 సంవత్సరాల కొరకు ఫర్నిషింగ్ & ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లను జాబితాలో చేర్చుట

నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ పరిధిలోకి వచ్చే నెల్లూరు జిల్లాలోని శాఖల కోసం బ్యాంక్ ప్యానల్‌లో జాబితాలో చేర్చబడేందుకు తగిన వనరులు, పని అనుభవం కలిగిన CPWD/PWD/MES/ పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు మరియు ఇతర పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ వద్ద నమోదుకాబడిన ఫర్నిషింగ్ మరియు ఎలక్ట్రికల్ కేటగిరీలు లోని ప్రముఖ కాంట్రాక్టర్ల నుండి సిండికేట్ బ్యాంక్ విడివిడిగా దరఖాస్తులను కోరుతుంది.

ఖాళీ దరఖాస్తు ఫారాలు కోసం నెల్లూరు వద్ద చెల్లించబడేలా సిండికేట్ బ్యాంక్ పేరున తీసిన డిడి (వాపసు రాదు) ద్వారా రూ.500/- చెల్లించాలి. దరఖాస్తు ఫారాలను అన్ని పనిరోజులలో కార్యాలయ వేళలలో **07.09.2017** వరకు పై కార్యాలయం నుండి పొందవచ్చును. అన్ని ఆధార డాక్యుమెంట్లు అటెస్టెడ్ కాపీలుతో తగు విధంగా పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను సీల్డ్ కవర్లలో ఉంచి పై కార్యాలయానికి **తేది 11.09.2017 న మ.3.00 గం.** లేదా అంతకంటే ముందుగా చేరవలెను.

ఎట్టి కారణం తెలియచేయకుండా ఏదైనా లేదా అన్ని దరఖాస్తులను అంగీకరించు లేదా తిరస్కరించుటకు బ్యాంకునకు హక్కు కలదు. ఇప్పటికే ప్యానల్‌లో ఉన్నవారు కూడా ఈ ప్రకటనకు ప్రతిస్పందనగా దరఖాస్తు చేయవలసిన అవసరం ఉంది.

దరఖాస్తులను బ్యాంకు వెబ్‌సైట్‌లో దిగువ తెలిపిన లింక్ **https//www.syndicatebank.in/english/Tenders.aspx** నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అట్టి సందర్భంలో నెల్లూరు వద్ద చెల్లించబడేలా సిండికేట్ బ్యాంక్ పేరున రూ.500/- (వాపసు రాదు) డిడితో పాటు దరఖాస్తును దాఖలు చేయాలి.

స్పష్టీకరణల కోసం సంప్రదించవలసిన వ్యక్తి **శ్రీ బి.లీలా రోహిత్, టెక్నికల్ ఆఫీసర్**, మొబైల్ నం. **9440905468.**

తేది: 29-08-2017 సం/- రీజినల్ మేనేజర్

పేద గుండెకు రంధ్రం

- శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించిన వైద్యులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు



బాలిక వెంకటరమణమ్మ

వెంకటాచలం: రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబం. దంపతులిద్దరూ కూలీ పనులకు వెళ్లనిదే పూటగడవని పరిస్థితి. వీరి ఇద్దరి కుమార్తెల్లో ఒకరి గుండెకు రంధ్రం పడిందని చెప్పడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. మండల కేంద్రమైన వెంకటాచలానికి చెందిన గురకల పాపయ్య, పద్మది నిరుపేద గిరిజన కుటుంబం. భూమి లేకపోవడంతో వీరు నిత్యం కూలీ పనులకెళ్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఒక్కపూట పనిలేకపోయినా అప్పు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి. పాపయ్య పెద్ద కుమార్తె వెంకటరమణమ్మ(5)కు రెండు నెలల నుంచి ఆరోగ్యం సక్రమంగా లేదు. పాపయ్య స్థానికంగా ఉన్న మందుల దుకాణానికి వెళ్లి మందులను కొనుగోలు చేసి మింగించేవారు. అయినా చిన్నారికి తగ్గకపోవడంతో గ్రామానికి చెందిన కొందరి వద్ద అప్పుచేసి నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. గుండెకు రంధ్రం పడిందని శస్త్ర చికిత్స చేయించాలని అక్కడి వైద్యులు సూచించారు. విషయం తెలుసుకున్న కొందరు స్థానికులు ఆరోగ్యశ్రీ ద్వారా బాలికకు వైద్యం చేయించాలని సూచించారు. దీంతో నెల క్రితం వెంకటరమణమ్మను హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా, వైద్యపరీక్షలు చేసి పంపారు. రూ.50 వేలకు మందుల ద్వారా వైద్యం చేస్తామని, అన్నీ సిద్ధమైన తర్వాత తెలియజేస్తామని పంపారు. ప్రస్తుతం వెంకటరమణమ్మను తల్లిదండ్రులు వెంకటాచలానికి తీసుకొచ్చారు. గుండెకు పడిన రంధ్రానికి శస్త్ర చికిత్స చేయించే స్తోమత వెంకటరమణమ్మ తల్లిదండ్రులకు లేదు. సాయం చేయాలనుకునే దాతలు 79956 41853 నంబర్‌ను సంప్రదించాలని బాధితులు కోరుతున్నారు.

కొలువుల నెలవు చెరువుపల్లి



- అధిక కుటుంబాల్లో ప్రభుత్వోద్యోగులు
- చదువుల్లో చైతన్యం

జీ చెరువుపల్లి (ఉదయగిరి):

ఉదయగిరి మండలంలోని ఓ కుగ్రామం గంగులరాజు చెరువుపల్లి. ఈ గ్రామం మండల కేంద్రం నుంచి సక్రమమైన రోడ్డు సౌకర్యానికి నోచుకోలేదు. కనీస వసతులు కరువైనా పిల్లలను చదివించి వృద్ధిలోకి తీసుకురావాలన్న తపన ఆ గ్రామస్తుల మనస్సుల్లో 30 ఏళ్ల క్రితమే పడింది. ఫలితంగా ప్రస్తుతం ఆ గ్రామంలోని ఎక్కువ కుటుంబాల్లో ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. చుట్టుపక్కల పల్లెలు కరువు బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కినా, ఈ పల్లెలో మాత్రం సమస్య అంతా తీవ్రంగా లేదు. నెలసరి వచ్చే జీతాలతో కుటుంబాలు సాఫీగా నడుస్తున్నాయి. మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా ఉంటూ స్ఫూర్తిని నింపే యత్నం చేస్తోంది.

45 మంది ప్రభుత్వోద్యోగులు

చెరువుపల్లిలో మొత్తం 70 కుటుంబాలు ఉంటాయి. వీరిలో బీసీలే అధికం. వీరిలో కూడా రాజు కుటుంబాలే అధికం. ఈ కుటుంబాలకు చెందిన వారే ఎక్కువ మంది ప్రభుత్వోద్యోగాల్లో కొలువుదీరారు. ఆ చిన్న పల్లెలో సుమారు 40 కుటుంబాలకు చెందిన 45 మంది వరకు ప్రభుత్వోద్యోగులు ఉండటం అంతా సులువైన విషయం కాదు. దీని వెనుక ఆ కుటుంబపెద్దల కృషి, కష్టం ఎంతో దాగి ఉంది. 15 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో కరువు తరచూ దోబూచులాడుతూ పంటలు పండక వ్యవసాయాధారిత కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యాయి. ఈ పరిణామం గ్రామస్తులను ఆలోచనలో పడేసింది. పిల్లల భవిష్యత్తు మారాలంటే చదువొక్కటే మార్గమని గ్రహించారు. అప్పటికే ఆ గ్రామంలో ఒకరిద్దరు ఉద్యోగుల మెరుగైన పరిస్థితులను గమనించి పిల్లలను చదవించడం ప్రారంభించారు. క్రమేణా ఆ గ్రామంలో 40 మందికి పైగా ప్రభుత్వోద్యోగాలను సాధించారు. ఎక్కువ మంది విద్య, వ్యవసాయ, ఆరోగ్య, విద్యుత్ రంగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఉన్నత కొలువులు సాధించాలనే తపన ఆ పల్లె యువతలో కనిపిస్తోంది.

ప్రతిభకు పురస్కారం

- 165 మందికి ఎస్‌ఎస్‌ఎఫ్ ప్రోత్సాహకాల ప్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఏటా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అందజేసే సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అవార్డులను ఈ ఏడాది 165 మందికి ప్రదానం చేశారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నుంచి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబర్చిన వివిధ క్రీడాకారులకు అందజేసే సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఏపీ టూరిజం హరిత హోటల్లో మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్డీఓ రమణయ్య మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని అందిపుచ్చుకొని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నూతన క్రీడా విధానాలవల్ల గ్రామీణస్థాయిలో ప్రతిభను గుర్తించే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. అనంతరం సెట్నెల్ సీఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. చిన్న దేశాలు విశ్వక్రీడావేదికపై పతకాలను సాధిస్తున్నాయని, విశాలమైన భారతదేశం అత్యుత్తమ పతకాలను సాధించాల్సి ఉందన్నారు. గ్రామీణస్థాయి నుంచే క్రీడల్లో ప్రవేశం ఉండటం వల్ల ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. బ్యాడ్మింటన్ కోచ్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ..స్వచ్ఛందంగా క్రీడాకారులను ప్రోత్సహించడం రాష్ట్రంలో మరెక్కడా లేదని కితాబిచ్చారు. స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ.. ఏటా క్రమం తప్పకుండా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేయడం సంతోషంగా ఉందని, రానున్న క్రీడా సంవత్సరంలో గ్రామీణ స్థాయిలో ప్రతిభగల క్రీడాకారులు, వారికి శిక్షణ ఇచ్చిన గురువులను సన్మానిస్తామని వెల్లడించారు. ఏ క్రీడకు చెందిన క్రీడాకారులకు ఏ స్థాయిలో అవసరమయ్యే ఆర్థిక, సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. టోర్నీల నిర్వహణ, క్రీడాకారులకు అవసరమయ్యే పరికరాలను అందిస్తామని తెలిపారు. అనంతరం 135 మంది క్రీడాకారులు, వారికి శిక్షణ ఇచ్చిన 30 మంది గురువులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వెటరన్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పసుపులేటి రామ్మూర్తి, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, ఓబిలి రవిచంద్ర, ఫౌండేషన్ సభ్యులు వెంకట్రావ్, ప్రసాద్‌రావు, పబ్బిశెట్టి శ్రీనివాసులు, సరాబు సుబ్రహ్మణ్యం, పూడిపర్తి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాలను అందుకున్న క్రీడాకారులతో నిర్వాహకులు

ఉత్సాహంగా పోటీలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):

హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవ సందర్భంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, హాకీ విభాగాల్లో 16 ఏళ్లలోపు బాలబాలికలకు ఆటల పోటీలను నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ – 2 వెంకటసుబ్బారెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. తొలుత ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి బొల్లినేని హాస్పిటల్ వరకు, అక్కడి నుంచి స్టేడియం వరకు క్రీడాకారులతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని జేసీ – 2 ప్రారంభించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విజేతలు..

- హాకీ బాలుర విభాగంలో విజేతగా గూడూరు జట్టు, రన్నర్స్‌గా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం జట్టు నిలిచాయి.
- బాలికల విభాగంలో విజేతగా జెడ్పీ హైస్కూల్ వెల్లంటి, రన్నర్స్‌గా ధ్యాన్‌చంద్ హాకీ క్లబ్, వెల్లంటి.
- కబడ్డీ బాలుర విభాగంలో విన్నర్స్‌గా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం జట్టు, రన్నర్స్‌గా లేగుంటపాడు జట్టు నిలిచింది.
- బాలికల విభాగంలో విన్నర్స్‌గా కొత్త కోడూరు జట్టు, రన్నర్స్‌గా ఆమంచర్ల జట్టు నిలిచాయి.
- వాలీబాల్ బాలుర విభాగంలో విన్నర్స్‌గా లేగుంటపాడు జట్టు, రన్నర్స్‌గా వెంకటగిరి జట్టు నిలిచాయి.
- బాలికల విభాగంలో విన్నర్స్‌గా కొత్తవంగల్లు జట్టు, రన్నర్స్‌గా కొత్తకోడూరు జట్టు నిలిచాయి.



తలపడుతున్న హాకీ జట్లు


జీ చెరువుపల్లి గ్రామం

...న్నత స్థితికి విద్య ఒక్కటే మార్గం

...రుగైన విద్య ద్వారా ఉన్నత స్థితికి చేరవచ్చు. దీనికి మా ...ామమే నిదర్శనం. ఇక్కడ అనేక ...టుంబాల్లో ప్రభుత్వోద్యోగులు ...న్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ...నేక మంది యువకులు ఉన్నత ...లువుల కోసం సాధన చేస్తున్నారు. ...ా నాన్న ఉపాధ్యాయుడు. ఆయన్ను ఆదర్శంగా తీసు...ని ఉపాధ్యాయుడినయ్యాను.



– నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు

పెద్దల కష్టమే మాలో మార్పు తెచ్చింది

వర్షాల్లేక పంటలు పండక మా పెద్దలు ఎంత కష్టపడింది కళ్లారా చూశాం. వ్యవసాయంతోనే భవిష్యత్తు లేదని గ్రహించాం. మా పెద్దల ఆలోచనలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగాలను సాధించాం.



– పెంచలరాజు, ప్రభుత్వోద్యోగి


...ోరాహోరీగా కబడ్డీ పోరు

మొక్కుబడిగా ముగించారు

...ీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా క్రీడాప్రాధికార ...్థ తూతూమంత్రంగా నిర్వహించింది. ఉదయం ...ీని సెట్నల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనం... 16 ఏళ్లలోపు బాలబాలికలకు కబడ్డీ, ...బాల్, హాకీ పోటీలను నిర్వహించారు. క్రీడా ...లు, క్రీడాసంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయు... కోచ్‌ల మధ్య సమన్వయ లోపంతో క్రీడాస్ఫూర్తి ...ంచింది. మైదానాలు అనువుగా లేకపోవడంతో ...బాల్ కోర్టులో నిర్వహించాల్సి వచ్చింది. మూడు ...గాల్లో వచ్చిన మూడు, నాలుగు జట్లతో పోటీ... నిర్వహించి చేతులు దులుపుకొన్నారు. హాకీలో ... జట్టులో ఐదుగురే క్రీడాకారులు ఉండటం చెప్పుకోదగ్గ విషయం. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ పేరుతో జరిగే పోటీల్లో ఐదుగురితో జట్టును ఏర్పాటుచేయడం, టెన్నిస్ కోర్టు అంత కోర్టులో హాకీ పోటీలను నిర్వహించడంపై అర్థం కాక హాకీ అభిమానులు మిన్నకుండిపోయారు. ఒక్క రోజు ముందు ప్రకటన ఇచ్చి జట్లను నమోదు చేసుకోవాలని డీఎస్‌ఏ చెప్పడం మొదలుకొని ఆటలను జరిపామంటే జరిపామనే చందంగా ముగించారు. కోట్లు పెట్టి మరమ్మతులు చేయించిన స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపునీరు ప్రతి మైదానంలో ఉండటం ఆటల నిర్వహణకు ఇబ్బందికరంగా మారింది.

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం



- నేత్రదానంపై పెరుగుతున్న అవగాహన
- నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభం

నెల్లూరు(బారకాసు):

సర్వేంద్రియానాం నయనం ప్రధానం.. నిజమే..చూపు లేకుంటే జగమే లేదు. అలాంటి చూపును మరణానంతరం సైతం సజీవంగా ఉంచేదే నేత్రదానం. ఇటీవలి కాలంలో అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అవయవదానాల్లో 70 శాతం వరకు సక్సెస్ రేటు నేత్రదానానికి ఉంది. ఒక్క నేత్రదానంతో కనీసం నలుగురికి చూపునివ్వవచ్చు. ఈ నెల 25 నుంచి 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గానూ సెప్టెంబర్ 8 వరకు అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నామని ప్రముఖ నేత్ర వైద్యురాలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ అధికారి మంజులమ్మ వివరించారు.

➡ ఐదేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం నేత్రదానం చేసేవారి సంఖ్య బాగా పెరిగింది. అప్పట్లో 15 నుంచి 20 నేత్రాలను సేకరించగలిగితే ఇప్పుడు 40 నుంచి 60 వరకు సేకరించగలుగుతున్నారు.

వాగ్దాన పత్రమివ్వాలి

- మరణానంతరం తన నేత్రాలను దానం చేయడానికి జీవించి ఉన్నప్పుడే అంగీకార పత్రమివ్వాలి.
- నేత్ర సేకరణ కేంద్రాల్లో వాగ్దాన పత్రాలను ఉచితంగా ఇస్తారు.
- వాగ్దాన పత్రం పూర్తి చేసి సంతకం చేసి నేత్ర సేకరణ కేంద్రానికి అందించిన వెంటనే నేత్ర దాతకు గుర్తింపుకార్డు ఇస్తారు. ఆ కార్డును నేత్రదాత ఎప్పుడూ తన వద్దనే ఉంచుకోవాలి.
- నేత్రదాన ప్రతిజ్ఞ చేసిన ఇంట్లో ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి.

ఐ కలెక్షన్ సెంటర్లు

నెల్లూరు నగరం: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, మోడరన్ ఐ హాస్పిటల్, పొగతోట.

పాటించాల్సిన జాగ్రత్తలు

- నేత్రదానం చేయాలనుకునే వారి కుటుంబసభ్యులు ఆలస్యం చేయకుండా వ్యక్తి మరణించిన వెంటనే నేత్ర సేకరణ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందించాలి.
- మృతదేహం ఉంచిన గదిలోని ఫ్యాన్‌ను ఆపేయాలి.
- మృతుని రెండు కళ్లను మూసి ఉంచాలి.
- మూసి ఉంచిన కళ్లపై రుమాలు పరిచి దానిపై ఐసు ముక్కలను ఉంచాలి.
- మృతుని తల కింద రెండు తలగడలను ఉంచి ఎత్తుగా ఉండేలా చూడాలి. దీనివల్ల కన్ను పాడిబారదు.

సేకరించేదిలా..

- మరణించిన ఆరు గంటల్లోపు నేత్ర సేకరణకు వీలవుతుంది.
- నేత్రాల నుంచి కార్నియా పొరను మాత్రమే తొలగించి భద్రపరుస్తారు. ఆ సమయంలో ఐదు నుంచి 10 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు.
- ఏ వయస్సు వారైనా, కళ్లద్దాలు ధరించిన వారైనా, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు ఉన్నవారు, క్యాటరాక్ట్(శుక్లాలు) ఉన్న వారు కూడా నేత్రాలను దానం చేయవచ్చు.
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు(ఎయిడ్స్, కేన్సర్, హెపటైటిస్, రేబిస్, సిఫిలిస్) నేత్రదానానికి అనర్హులు.
- అంతిమ సంస్కారాలకు నేత్రదానం వల్ల ఎలాంటి ఆటంకం, ఆలస్యం జరగదు.
- మృతదేహం ఇంటి వద్ద, ఆస్పత్రి, మార్చురీ, శ్మశానంలో ఎక్కడ ఉన్నా నేత్ర సేకరణ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే చేరుకొని కంటి కార్నియా పొరను సేకరిస్తారు.
- నేత్రదాన వాగ్దాన పత్రంపై సంతకం చేయకపోయినా నేత్రదానం చేయవచ్చు.
- నేత్రదాన గ్రహీత వివరాలను గోప్యంగా ఉంచుతారు.
- మహోన్నతమైన ఈ దానానికి గుర్తింపుగా నేత్రదాత కుటుంబానికి ఐ బ్యాంక్ నుంచి ప్రశంసపత్రం అందుతుంది.

ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు

నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సుధ ఆధ్వర్యంలో మంగళవారం ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బెయిల్ తీసుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. జైల్లో వసతులను ఆరాతీశారు. జైలర్ జయరామిరెడ్డి, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధ



కనులపండువగా విఘ్నేశ్వరుడి కల్యాణోత్సవం

నెల్లూరు(బృందావనం) : స్థానిక పప్పులవీధిలోని శ్రీసిద్ధివిఘ్నేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీసిద్ధివిఘ్నేశ్వర కల్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి కనులపండువగా జరిగింది. వేదపండితులు, ఆలయ అర్చకులు మాచవోలు రాజశేఖరశాస్త్రి, మాచవోలు కోటేశ్వరశర్మల ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారు గజవాహనంపై సర్వాలంకారశోభితులై నగరోత్సవం చేశారు.

పాడి - పంట

వరిలో ఎలుకలతో అధిక నష్టం



- ప్రజలకు ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం
- డీడీఏ విజయనిర్మల

నెల్లూరు రూరల్ : వరిపైరులో విత్తనం వేసినప్పటి నుంచి పంట కోసే వరకు ఎలుకలతో పంట నష్టం అధికంగా జరుగుతోంది. ఒక జత ఎలుకలు అనుకూల పరిస్థితుల్లో ఏడాదిలో 1500 ఎలుకలు వరకు తమ సంతతిని వృద్ధి చేసుకునే అవకాశం ఉంది. వరిలో సామూహిక ఎలుకల నివారణ పద్ధతులను పాటించడంతో నష్టాన్ని తగ్గించుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయనిర్మల పేర్కొన్నారు. ఎలుకలు సమస్య పెరగడానికి కారణాలు, నివారణ కార్యక్రమాల గురించి డీడీఏ వివరించారు.

ఎలుకల సమస్య పెరగడానికి కారణాలు

- ఏడాది పొడవునా ఎలుకల నివాసానికి అనువైన ప్రదేశాలు, ఆహారం, నీరు అందుబాటులో ఉండటం. ఎలుకల సంతానోత్పత్తికి అనుకూలమైన వాతావరణం.
- విచక్షణా రహితంగా వాడే పురుగు మందుల వల్ల సహజ శత్రువులైన పాముల వంటి వాటి సంఖ్య తగ్గిపోవడం.



- పొలం గట్లు శుభ్రంగా ఉంచకపోవడం.
- సకాలంలో ఎలుకల నివారణ ఒకే మారు ఎక్కువ విస్తీర్ణంలో రైతులందరూ సామూహికంగా చేపట్టకపోవడం.
- సరైన మోతాదులో సరైన ఎర పదార్థాలతో విషపు ఎరలను తయారు చేయకపోవడం

ఎలుకలతో అధిక నష్టం

నానాటికీ పెరుగుతున్న ఎలుకల నష్టాన్ని అరికట్టి వరిలో అధిక దిగుబడులు సాధించేందుకు వంగడాల ఎంపిక, వివిధ యాజమాన్య పద్ధతులతో పాటు ఎలుకలను నివారించాలి. కేవలం ఎలుకల వల్ల జరిగే పంట నష్టామే కాక వాటి ద్వారా ప్రబలే ప్లేగు, లెప్టో, స్పైరోసిస్, సాల్మోనెల్లోసిస్ వంటి వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉంది. వేసవి కాలంలో ఎలుకల నివారణ చేపట్టాలి. ఇలా చేయలేని పరిస్థితుల్లో వరి దుబ్బు చేసే దశలో ఎలుకల నివారణ సామూహికంగా చేపట్టాలి. కేవలం పంట పొలాల్లోనే కాకుండా కాలువ గట్లు, పోరంబోకు స్థలాలు, కొబ్బరి తోటలు, నివాస ప్రాంతాల్లోనూ నివారణ చేపట్టాలి.

సామూహిక ఎలుకల నివారణ

ముందు జాగ్రత్తల చర్యలుగా గట్లు చెక్కి శుభ్రం చేయాలి. లోతుగా దుక్కులు దున్నడం, ఒకే సారి కోతకు వచ్చే వంగడాలను సాగుచేయడం వంటి చర్యలను రైతులు చేపట్టాలి. ఇలాంటి చర్యలతో ఎలుకలకు నిలువ నీడ లేక, ప్రత్యామ్నాయ ఆహారం దొరకక అవి దూర ప్రాంతాలకు వలస పోతాయి. వీటికి తోడు రసాయనాల ద్వారా నివారణ చర్యలు చేపట్టాలి.

బోమోడయోలోన్ ఎరల ద్వారా ఎలుకల నిర్మూలన

తొలి రోజు పొలం గట్ల మీద, పొలం చుట్టూ ఉన్న పోరంబోకు స్థలాల్లోను, కాలువ గట్లమీద ఉన్న అన్ని ఎలుకల కన్నాలను గుర్తించి వాటిని మట్టితో మూసి వేయాలి.

- రెండో రోజు తెరుచుకున్న ఎలుకల కన్నాలను గుర్తించి 15 గ్రాముల విషపు ఎరను(96 పాళ్లు నూకలు, 2 పాళ్లు నూనె, 2 పాళ్లు బ్రోమోడయాలోన్ విషం) పొట్లాలుగా కన్నంలో ఉంచాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ఎలుకల మందు మోతాదుకు మించకుండా, తగ్గకుండా ఎరలను తయారు చేసి సాయంత్రం సమయంలో మాత్రమే కన్నంలో ఉంచాలి.
- అల్యూమినియం ఫాస్పైడ్ గుళికలను ఉదయం పూట మాత్రమే గొట్టం ద్వారా కన్నం లోపలికి వేసిన వెంటనే కన్నాలను మట్టితో మూయాలి.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

- One Sitting (T&C) BA / B.Com/ BBA/ Bsc/ MA/ Msc/ MBA/ Diploma. B.Tech. Vivek College, Nellore. Contact Cell: 99481 59688 [NA-3631]
- డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]
- Flash.. Flash.. Andhra University. Degree One Sitting and 10th, Inter, PG, Diploma, B.Tech, M.Tech, ITI. Eligible for All Government Jobs. Further Details Contact: 70366 72144. [N-878012]

COACHING

- Lotus Medical Academy NEET Long term New Batch Start from 1-9-2017, Netaji Nagar, Nellore. Cell: 89785 77627 [NA-7257]

DIRECT FINAL YEAR

- ఒకే సం॥ 10th, Inter & B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech, Eligible for Govt Jobs శ్రీభారతి స్టడీ సెంటర్, నెల్లూరు - గూడూరు. 94415 53070. [N-878262]
- 10th, Inter & B.A, B.Com, B.Sc, BBA, BCA, MA, M.Com, MBA, MCA Diploma, B.Tech, Rips చాకలి వీధి నెల్లూరు. సంప్రదించండి. సెల్: 80080 10144. [NA-3630]

Real Estate

FLAT FOR SALE

- శ్రీసాయిహర్ష హోమ్స్ నెల్లూరు పెదపడుగుపాడులో 2 BHK మిని అపార్ట్‌మెంట్ 1086Sqft & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు.బ్యాంకులోను సౌకర్యం. సంప్ర : 94935 17497, 99481 35809. [N-847924]

HOUSE FOR SALE

- నాయుడుపేట, అగ్రహారంపేట నందు 10 అం॥ స్థలంలో 9 అం॥ కట్టుబడి ఇల్లు అమ్మబడును. సెల్ : 86392 46205, 94926 09383. [N-878260]

PLOT FOR SALE

- ఆత్మకూరు బస్టాండ్ నుండి 6 కి.మీలో 4 రోడ్ల జంక్షన్, నరుకూరు సెంటర్, గేటెడ్ కమ్యూనిటీ DT CP ప్లాట్స్ అనుకూలమైనధరలో, 80% బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 10 గ్రాగోల్డ్‌ఫ్రీ. 8008615946 [NA-7264]
- 90 వేలకే ప్లాట్ ఇంటర్నేషనల్ స్టేడియం నగరవనం ఇండస్ట్రీయల్ పార్క్, అతి దగ్గరగా ప్లాట్స్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ ఫ్రీ, ఇ.యం.ఐ. సౌకర్యం, ఈ నెల ఆఖర మాత్రమే. సెల్: 7661929417 [NA-7265]

TO-LET

- బుచ్చిరెడ్డిపాళెంలో చెన్నూరు రోడ్డు నందు 1800 Sq.ft బ్యాంకుకి గానీ, ఆఫీస్‌కు గానీ, షోరూమ్‌లకు గానీ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9640337070, 9491341346. [N-878387]
- 2BHK Flat 1st Floor, Amrutha Estates Appartments, Opp Veda Vyasa School, Magunta Layout for Rent. 90005 30307, 73967 55593, 94914 55343. [NA-7263]

Services

AGRI BUSINESS

- భద్రాచలం క్లోన్స్: జామాయిల్, సవక క్లోన్స్, మలబారు వేప, మునగ, ఎర్రచందనం, టేకు మొక్కలు నెల్లూరులో లభించును. సంప్రదించండి: 9490785649. [NA-7253]

ASTROLOGY

- జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, సిరిమల్టీ ఫ్లెక్స్ ప్రక్కన, నెల్లూరు ✆ 99599 23006. [B-0047]

BUSINESS OFFER

- శ్రీ మాధా క్యాండిల్స్ : రోజుకు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు. ముడిసరుకు మేమే ఇస్తాం, బై బ్యాక్ మేమే కోంటాం. నోచార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-860783]
- నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-168]
- పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్, తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మిషన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మి - 79954 35872. [R-318]
- ఇంటి వద్ద ఉండి రోజూ అడ్రస్సులు వ్రాయడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు పూర్తి వివరాలు గల ఫ్రీ బుక్‌లెట్ కొరకు మీ అడ్రస్సును SMS గాని Phone గాని చేయండి. 9177849267 [C-860683]
- శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కోంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]
- మీ ఇంటి దగ్గరే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేస్తూ అధిక ఆదాయం సంపాదించండి. వివరాలకు సంప్ర: 8465940151. [M-855900]

INTERNET

- HMC Fibernet, Purely Unlimited Plans: 4 Mbps - 600/-, 7 Mbps - 800/-, 10 Mbps - 1100/- Only, 20 Mbps, 50 Mbps lines available. Contact: 8688866669 [NA-7252]

TAILORING

- ఉచిత టైలరింగ్ శిక్షణ: బేసిక్స్ నుండి మోడల్స్ వరకు కేవలం 45 రోజులలో నేర్పించి ఉపాధి కల్పించబడును. Govt సర్టిఫికేట్ ఇవ్వబడును నెల్లూరు. సెల్: 8801306394 [N-878193]

GOLD FINANCE

- బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]
- బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]
- బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]
- Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

WEIGHT LOSS

- 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

TOURS & TRAVELS

- కావేరి పుష్కర యాత్రలు: శ్రీరంగం, త్రివేండ్రం, రామేశ్వరం, తంజావూరు, తిరుణళ్ళారు, నామక్కల్ తేది: 8.9.17 6 రో॥ టి1కి 5,999/-, రూం+భో॥. కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504. [NA-7249]
- దసరా సందర్భంగా షిర్డీ, 5 జోతిర్లింగాలు 3 శక్తిపీఠాలు, పండరీపురం. భద్రాచలం, కాళేశ్వరం, వరంగల్. 20.9.17 తేదీ 9 రోజులు టిక్కెట్ 1కి 9999/- కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-7230]
- కావేరి పుష్కర యాత్ర: గరువాయూర్, త్రివేండ్రం, తిరుచూర్, కన్యాకుమారి, కుర్తాళం, 10 కాశి, భవాని, రామేశ్వరం,శ్రీరంగం11.9.17టి॥రూ.5900/-, 21.9.17 3రో॥ టి:3200/-. బొబ్బల శేషయ్య: 98665 27640 [NA-466]

Wanted

- Airtel: Wanted Customer Relation Officer (F) and Marketing Executives(M). Qlfy: Inter and above. Opp-Nippo, Vedayapalem, NLR. Cont: 90001 44918, 77020 27498. [NA-1220]
- Wanted Lady Teachers With Fluency in English for K.G and Primary Classes. Contact: 90000 55135. [NA-7219]
- Wanted Teachers to teach Maths for 8th, 9th, 10th Classess. Salary 10,000/- Contact: 9966776907 [NA-7269]
- Short listed MBA, MCA, Freshers and Retired Middle Mgnt. people consider for training. Cell: 99850 16999. [NA-6871]
- Jobs @ Bank Product (Personal Loans) Telecaller: Graduate & M.S.Office. Salary: 10,000/-. Nellore Town, Sales Exe.: 10+2, Sal: 10,000/-. 8340900666 [N-878320]
- SPICY BOX REST AURANT : JOB FOR PART TIME / FULL TIME, College going students with attractive salary Contact: 72077 89007. [NA-6871]
- కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సెల్: 9494451122. [NA-1219]
- తిరుపతి ఏరియాలో విద్యాసంస్థలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఉచిత భోజనం.జీతం: 7000/- సంప్రదించండి. సెల్: 9441551320, 9246426492. [N-878396]
- గూడూరు ఎయిర్‌టెల్ ఆఫీసు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత ఇంటర్. గూడూరు పరిసర ప్రాంతముల వారికి ప్రత్యేక ప్రాధాన్యత. సెల్: 98491 41777 [N-847926]
- క్యాటరింగ్ వర్క్ పనిచేయుటకు స్త్రీ పురుషులు కావలెను. డైలి పేమెంట్ రూ.900/-. టైమ్: ఉ॥ 8 నుంచి మ॥ 1.30. సా॥ 4 నుంచి రాత్రి 11.30 వరకు, F/P. 9052984264 [N-878395]
- 10th, ఇంటర్ (P/F) కలిగిన AP Govt. గుర్తింపు పొందిన Apex కంపెనీలో జాబ్స్ కలవు. వ. 28 సం॥లలోపు, మంచి వేతనం, ఫీజ్ లేదు. రూమ్ ఫ్రీ. ✆ 91824 27345 [B-1294]
- SR Ayur Pharma ISO & GMP సర్టిఫైడ్ కంపెని ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. Qul: ఇంటర్, డిగ్రీ. Cont: 88856 26363, 94931 26059 [G-550596]
- ఫుల్ / పార్ట్ జాబ్స్, రిసెప్షన్, కం॥ ఆప॥, కలె॥ ఎగ్జిక్యూటివ్స్, డెలివరి బాయ్స్, సూపర్ వైజర్స్, ఐటిఐ వాళ్ళకు కూడా జాబ్స్. జీతం: 7 - 10,000/-, రూ॥ + భో॥ సంప్ర: 8463929141 [N-878322]
- నెల్లూరు నగరంలో గ్యాస్ సర్వేవర్క్ చేయుటకు ఆండ్రాయిడ్ మొబైల్ (1జిబిరామ్) కలిగిన యువకులు కావలెను. వయస్సు: 27 లోపు సెల్: 96187 07399, 70972 49855. [NA-23]
- ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కంపెనీ కొరకు R.O.వాటర్ ప్యూరిఫైయర్స్ & R.O. మినరల్ వాటర్ ప్లాంట్స్ టెక్నీషియన్స్ కావలెను. Freshers can also apply. 8500074575. [N-878183]
- శ్రీరామ్ గ్రూప్‌లో పనిచేయుటకు Bed/ S.O/ టెలి కాలర్స్ కావలెను. Qlf: Inter/Any Degree. Salary: 10 వేలు+ ఇన్‌సెంటివ్స్ సంప్రదించండి: 90521 55545 [N-878194]
- ప్రముఖA.P(R)సంస్థలో పర్మినెంట్‌గా జాబ్స్ చేయుటకు 7,10,ఇంటర్,డిగ్రీ,డిప్లమా, చదివిన వ:17-24సం.లోపు యువకులు కావలెను.నో ఫీజు, రూంఫ్రీ. ✆ 9100647227. [T-863199]
- డా॥ పి.మధుసూదనశాస్త్రి హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు కావలెను. బయోడేటా సర్టిఫికేట్స్‌తో నేరుగా సంప్ర: కాంప్లెక్స్ రోడ్డు, పొగతోట, నెల్లూరు. [NA-7262]
- నెల్లూరులో ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు క్లాస్ ఇన్ చార్జి/ మార్కెటింగ్ ఇన్ చార్జి/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9133345575, 9133345588 [NA-24]
- HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్దులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ॥ 20-40 సం॥ రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలీకాలర్స్ కావలెను. MGB మాల్ వెనుక, దర్గా మిట్ట. సెల్: 93949 81116. [NA-7266]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

తెలుగు ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు జాతీయ పురస్కారం



ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రాపూరు : రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగుపండిట్, గురజాడ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ప్రసాద్‌ను చిత్తూరు లలిత కళాసాగర్ సాహితీ సంస్థ శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారంతో సత్కరించింది. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చిత్తూరులోని రేణుకా కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన సభలో ప్రసాద్‌ను లలితకళాసాగర్ సాహితీసంస్థ వ్యవస్థాపకుడు మద్రిపూడి దేవేంద్ర సత్కరించారు. తెలుగుసాహిత్యంలో ప్రసాద్ చేస్తున్న సాహితీ సేవలను గుర్తించి ఆయనకు శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి అరుణాచలం, మద్రాసు విశ్వవిద్యాలయం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధ్యక్షుడు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం

కైకాల సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జునరావు

నాయుడుపేటటౌన్: ఆంధ్ర, తెలంగాణలతో పాటు కర్ణాటక రాష్ట్రాల్లో కైకాల సంఘం తరపున సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. నాయుడుపేట ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం ఆ సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కోరికాల భక్త కైకోలన్ అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు తేలు వీరా మల్లికార్జునరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఇందులో పలు సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులను ఆర్థికంగా అదుకునేందుకు చేపడుతున్న అంశాలపై సమీక్ష జరిపారు. అలాగే శ్రీశైలంలోని అన్నదాన సత్రంలో మూడు రాష్ట్రాల వారికి ఉచిత భోజన, వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్ రూ.50 వేల చెక్కును విరాళంగా ఆ సంఘ నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీరామ్మూర్తి, బి.నర్సింగరావు, వి.శివరామ్ ప్రసాద్, ఏ సత్యనారాయణ, ఎం.రామభద్ర రాజు, కైకాల సంక్షేమ సంఘ డివిజన్ నాయకులు జీ రామకృష్ణ, గోపాల్, సూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బడిలో నీళ్లు.. గుడిలో పాఠాలు!



మడుగులా మారిన పాఠశాల వరండా

ప్రస్తుతం కురుస్తున్న అడపాదడపా వర్షాలకు పూలతోట పంచాయతీలోని కట్టువాపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల జలమయం అయ్యింది. మూడు రోజుల నుంచి పాఠాలను స్థానిక దేవాలయంలో బోధిస్తున్నారు ఉపాధ్యాయులు. 46 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఒకే తరగతిగది ఉంది. పాఠశాల ఆవరణం, తరగతి గది పల్లపు ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షం కురిసినా.. నీళ్లు మొత్తం తరగతి గదిలోకి వచ్చేస్తున్నాయి. దీంతో విద్యార్థుల చదువులకు తీవ్రంగా ఆటంకం ఏర్పడుతోందని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అంటున్నారు. వర్షాలు వచ్చిన ప్రతిసారీ విద్యార్థులకు ఈ తిప్పలు తప్పడం లేదు. కనీసం పాఠశాల ఆవరణాన్ని చదును చేయమని అధికారులకు, పంచాయతీ పాలకులకు తెలిపినా.. పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.

– దొరవారిసత్రం



పాఠశాల గదిలోని వర్షపు నీళ్లను తోడుతున్న విద్యార్థులు

రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌తో

• కలెక్టర్ ముత్యాలరాజు

భూ సమస్యలు దూరం

వాకాడు: రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌తో భూ సమస్యలు పరిష్కరించేందుకు నూతన సాఫ్ట్‌వేర్ రూపొందించామని కలెక్టర్ రేవు ముత్యాలరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డుల ప్యూరిఫికేషన్ ద్వారా ఇప్పటికే జిల్లాలో 12 లక్షల సమస్యలు గుర్తించామని, వాకాడు మండలంలో 18 వేలు ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యలను మండల స్థాయిలో ఆయా గ్రామాల వీఆర్వోలు మూడు విధాలుగా పరిశీలన చేసి కలెక్టరేట్‌కు పంపడం జరుగుతుందన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో డివిజన్ల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో చేపట్టినట్లు పేర్కొన్నారు. కోర్టు కేసుల వంటివి మినహా మిగిలినవి పరిష్కారం అవుతాయన్నారు.

అనుమతి ఉన్న రీచ్‌లో ఇసుకను తవ్వుకోవచ్చు

అనుమతులు ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి జిల్లా పరిధి వరకు ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను తీసుకు పోవచ్చునని కలెక్టర్ ముత్యాలరాజు తెలిపారు. జిల్లా సరిహద్దులు దాటితే మాత్రం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్ద కాంట్రాక్టులకు మాత్రం ఆయా మండల రెవెన్యూ కార్యాలయంలో పర్మిషన్ తీసుకుని ఇసుకను తరలించాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు లావణ్య, ఎంపీడీఓ ప్రమీలారాణి, సిబ్బంది ఉన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్టీయూ సంఘ ఉపాధ్యాయులు

నెల్లూరు(అర్బన్) ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజమనోహర్ మాట్లాడారు. నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పీఎఫ్ సౌకర్యాలను ఒక్క కలం పోటుతో ప్రభుత్వాలు రద్దు చేశాయని ఆరోపించారు. ప్రపంచ బ్యాంకుకు సలాం కొట్టిన భారత ప్రభుత్వం ఉద్యోగుల డబ్బును షేర్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టి వారికి లాభాలు చేకూర్చే విధానాలు తీసుకుని రావడం అన్యాయమన్నారు. నూతన విధానాల పేరుతో వృద్ధాప్యంలో భద్రతలేని , బతకలేని కాంట్రిబ్యూటరీ పెన్సన్ (సీపీఎస్) విధానాన్ని తెచ్చిన ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) అమలవుతోందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులే తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. అనంతరం ఇన్‌చార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వేణుగోపాల్, ఎస్.వల్లిరాజు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసులు, జిల్లా ఆర్థిక శాఖ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

నెల్లూరు(అర్బన్): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నీడాప్, ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ, డీ ఫార్మసీ, బీ ఫార్మసీ చదివిన యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఆర్డీఏ పీడీ లావణ్యవేణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం స్థానిక అయ్యప్పగుడి దగ్గర ఉన్న క్యాటరాన్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అపోలో ఫార్మసీ, ఆసుపత్రిల్లో ఎంపికైన వారు పని చేయాల్సి ఉంటుందన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. జీతంతో పాటు యూనిఫాం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రూపు ఇన్సూరెన్స్, నెలవారి ఇన్‌సెంటీవ్స్, బోనస్‌లు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు తమ బయోడేటా, రేషన్‌కార్డ్, విద్యార్హత సర్టిఫికేట్లు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకుని ఇంటర్వ్యూల హాజరు కావాలని కోరారు.ఇతర వివరాలకు 0861–, 232 1261, 90001 01558కు సంప్రదించవచ్చన్నారు.

కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగాల్లో కొనసాగించాలి



ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలని కోరుతున్న అంజాద్‌బాషా, అబ్దుల్ హమీద్

ఆత్మకూరురూరల్ (ఏఎస్‌పేట) ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేటలోని ఖాజానాయబ్ రసూల్ వారి దర్గాలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు అంజాద్ బాషా, అబ్దుల్ హమీద్‌లను ఇటీవల దర్గా ముతవళి ఉద్యోగాల నుంచి అకారణంగా తొలగించారు. దీంతో ఆ ఉద్యోగులిద్దరూ కోర్టుకు వెళ్లడంతో వారిని తిరిగి యథాతదంగా ఉద్యోగాల్లో చేర్చుకోవాలని, తదుపరి విచారణ జరిగేంత వరకు ఉద్యోగులుగా గుర్తించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో వారు మంగళవారం దర్గా ముతవళికి ఆర్డర్ కాపీని ఇచ్చేందుకు రాగా ఆయన అందుబాటులో లేరని వారు తెలిపారు. ఈ విషయమై వక్ఫ్‌బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ హుస్సేన్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన కూడా ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసినట్లు తెలిపారు. దీంతో బాధితులు కోర్టు ఆర్డర్ ప్రకారం తమకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కాగా దర్గా ముతవళి కొద్ది రోజులుగా అందుబాటులో లేరని, ఈ నెలలో ఇప్పటికే పలుమార్లు ఆయన సెలవులో ఉన్నారని, దీంతో దర్గాలో పూజా కార్యక్రమాలకు అవరోధాలు కలుగుతున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.

వైట్నర్‌కు బానిసలవుతున్న చిన్నారులు



చెట్ల మాటున వైట్నర్ పీల్చుతున్న ఎన్టీఆర్ గిరిజన కాలనీ చిన్నారులు

కొడవలూరు : గిరిజన చిన్నారులు వైట్నర్‌కు బానిసలుగా మారుతున్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ గిరిజన కాలనీలో బహాటంగానే వైట్నర్ పీల్చడం మంగళవారం వెలుగు చూసింది. కాలనీకి చెందిన కొందరు చిన్నారులు చెట్ల మాటుకు వెళ్లి వైట్నర్ పీల్చుతుండటం స్థానికులు వీడియో కెమెరాల్లో రికార్డింగ్ చేశారు. చాలా రోజులుగా ఇక్కడి చిన్నారులు వైట్నర్‌కు అలవాటు పడినట్లు తెలుస్తోంది. దుకాణాల్లో చిన్నారులు వెళ్లినా వైట్నర్ విక్రయిస్తుండటం, దీని ధర బాగా తక్కువ కావడంతో వీరు బానిసలుగా మారుతున్నారు. నార్తురాజుపాళెం శ్రీధర్‌రెడ్డి ప్లాట్లలో ఉన్న గిరిజన చిన్నారులు, గండవరం, తూర్పు కాలువ కట్టపై ఉన్న గిరిజన పిల్లలు కూడా వైట్నర్‌కు అలవాటు పడి, చెట్ల మాటున పీల్చుతుండటం పలు పర్యాయాలు గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. వైట్నర్ పీల్చడం వల్ల మత్తు వస్తుండటంతో ఈ అలవాటు ఒకరి నుంచి మరొకరికి పాకుతూ వస్తోందని అంటున్నారు. కుటుంబ సభ్యులు వీరిపై ప్రత్యేక దృష్టి సారించకపోవడం, తినుబండారాల పేరుతో నగదు చేతికందిస్తుండటంతో వారు ఆ నగదును వైట్నర్ కోసం వినియోగిస్తున్నారని తెలిసింది. దీనికి అలవాటు పడితే ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీవితసాఫల్య పురస్కారం ప్రదానం రేపు


ఆహ్వానపత్రికలను ప్రదర్శిస్తున్న దృశ్యం

నెల్లూరు (బృందావనం) : నగరానికి చెందిన కొండా బలరామిరెడ్డికి కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జీవితసాఫల్య పురస్కారం అందజేస్తున్నట్లు ఆ ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాకారులు, సాహితీవేత్తలకు ఆత్మీయుడైన బలరామిరెడ్డికి ఈసారి పురస్కారం ఇస్తున్నామని కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నారాయణ, ప్రముఖ నటి వై.విజయ హాజరవుతారని చెప్పారు. సమావేశంలో ఆదిత్య డిగ్రీ కళాశాల అధినేత ఆచార్య ఆదిత్య, హోటల్ యశ్‌పార్క్ అధినేత కోట గురుబ్రహ్మం, కొండా బలరామిరెడ్డి, ఎన్.దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

సీరియల్ టిక్కెట్లు కేటాయించండి


సీఐకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నెల్లూరు(మినీబైపాస్) : సినీనటుడు బాలకృష్ణ నటించిన పైసా వసూల్ చిత్రం సెప్టెంబర్ ఒకటిన విడుదలవుతోందని, అభిమానులకు ప్రత్యేక సీరియర్ నంబర్లతో టిక్కెట్లు కేటాయించాలని బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం మూడో పట్టణ సీఐ పాపారావుకు వినతిపత్రం అందజేశారు. బ్లాక్‌లో టికెట్ల విక్రయాన్ని అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వై.రవి, ప్రధాన కార్యదర్శి కె.రమేష్‌బాబు, జాన్ గిరిబాబు, ఎస్.మురళీమోహన్‌రావు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉచిత శిక్షణ

నెల్లూరు రూరల్ : ఐటీడీఏ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి కమలకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్స్, డయాబెటిక్ ఎడ్యుకేటర్, ఎమెర్జెన్సీ మెడికల్ కేర్ టెక్నీషియన్ మూడు నెలల కోర్సు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెట్స్ కోర్సుకు టెన్త్ ఉత్తీర్ణత, మిగిలిన కోర్సులకు ఇంటర్మీడియట్ ఉతీర్ణులై 18 నుంచి 30 సంవత్సరాల లోపు గల వారు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు మీ–సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డు జెరాక్స్ కాపీలతో కొండాయపాలెంగేటు సెంటర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో సెప్టెంబర్ 4వ తేదీన జరిగే ఎంపికలకు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు ఐటీడీఏ కార్యాలయంలో లేదా వెంకటాచలం మండలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ సెల్ నంబర్ 8187899877ను సంప్రదించాలన్నారు.

వృద్ధాశ్రమానికి నగదు వితరణ

నెల్లూరు(బృందావనం) : బాలాజీనగర్‌లోని విశాలాక్షి వృద్ధాశ్రమానికి ఆ ప్రాంతంలో ఉన్న షేడ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నిర్వాహకులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారని ఆశ్రమ నిర్వాహకులు కోసూరురత్నం తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పి.లిజిఫ్లోరెన్స్ నగదు పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు.


సాక్షి పాఠకులకు విజ్ఞప్తి
మీరు సాక్షి చందాదారుగా చేరదలచుకున్నారా!
సాక్షి దినపత్రిక అందడంలో ఇబ్బందులున్నాయా!
అయితే క్రింది నెంబర్లలో సంప్రదించండి. (7am-8pm)
ఎ.సి.ఎం : 90100 08366
99636 43907
టోల్‌ఫ్రీ నెం : 1800 270 1083 (7a.m. to 8 p.m)

‘తెలుగుభాషను కాపాడుకుందాం’



శ్రీచైతన్యలో విద్యార్థులకు బహుమతి ఇస్తున్న డీఈఓ

నెల్లూరు(బృందావనం) : తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగువారందరిపై ఉందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఢిల్లీరావు అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురమందిరం ప్రాంగణంలోని రేబాలలక్ష్మీనరసారెడ్డి స్మారకభవనంలో గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. డీఈఓ మువ్వా రామలింగం, హోంగార్డ్స్ డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కవులు, రచయితలు ఉన్నంత కాలం తెలుగుభాషకు మరణం లేదన్నారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం జరిగింది. కవులు, సాహితీవేత్తలు ఆర్.గోపాలరెడ్డి, అగస్త్యరాజు సుబ్బారావు, వింజమూరు మస్తాన్‌బాబు, చీదరాల చెన్నయ్యలను ముఖ్యఅతిథులు సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు, ఎస్.వి.రమేష్‌బాబు, అందె శ్రీనివాసులు, నలుబోలు బలరామయ్యనాయుడు, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

- గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక ట్రంకు రోడ్డు గాంధీబొమ్మ సమీపంలోని అమరావతి చాంబర్‌లో నిర్వహించారు. 25 కళాసంఘాల గౌరవాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంపాదన కోసం పరాయి భాషను నేర్చుకోవడంలో తప్పులేదని, అయితే మాతృభాషను మరవడం తగదన్నారు. హరివిల్లు క్రియేషన్స్ అధినేత దోర్నాల హరిబాబు, అమీర్‌జాన్ ఆర్ట్ అకాడమీ ఆర్గనైజర్ అమీర్‌జాన్, పాడుతాతీయగ ఆర్కెస్ట్రా భాస్కర్, ఘంటసాల మ్యూజిక్ అకాడమీ(గామా) నిర్వాహకులు నీలకంఠం శ్రీనివాసులురెడ్డి, జిల్లా డ్యాన్స్‌మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిబాబు, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు హరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్కువ పెంచుకోవాలి

నెల్లూరు(టౌన్) : చిన్నతనం నుంచి తెలుగు భాషపై మక్కువ పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం అన్నారు. సంతపేటలోని శ్రీచైతన్య స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, ప్రముఖ రచయిత చీమకుర్తి వెంకటేశ్వర్లు, ఏజీఎం కొండారెడ్డి, ప్రిన్సిపల్ కల్పన పాల్గొన్నారు.

- వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థులు భారతమాత, గిడుగు రామ్మూర్తి, వివిధ కవుల వేషధారణలో వచ్చి ఆకట్టుకున్నారు. బుర్ర కథ, నాటకం, నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ ప్రకాష్, ఏజీఎం కొండారెడ్డి, ప్రిన్సిపల్ అనితా మేరి పాల్గొన్నారు.

పద్య పోటీలు

నెల్లూరు రూరల్ : కొండాయపాళెం దళితవాడలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పద్య పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ఈవీఎస్ నాయుడు, స్కూల్ హెచ్‌ఎం భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు హరీష్, మాధవి, అపర్ణ పాల్గొన్నారు.


గిడుగుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం


కవుల వేషధారణలో విద్యార్థులు


సన్మానం అందుకున్న కవులు


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

నేత్రదానంతో వెలుగు నింపండి

- **డీబీసీఎస్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మంజులమ్మ**



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డాక్టర్లు మంజులమ్మ, శివప్రతాప్‌రెడ్డి

నెల్లూరు(బారకాసు) : నేత్రదానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మంజులమ్మ పిలుపునిచ్చారు. 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నగరంలోని దర్గామిట్టలో ఉన్న డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆస్పత్రి అధినేత, ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ శివప్రతాప్‌రెడ్డి, డాక్టర్ మంజులమ్మలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం, సంక్రమణ వ్యాధులు, రసాయన పరమైన గాయాల వల్ల అంధత్వం వస్తుందన్నారు. డాక్టర్ శివప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయాలని కోరారు. ర్యాలీ ఆస్పత్రి నుంచి కేవీఆర్ పెట్రోల్‌బంకు మీదుగా పోలీస్ కవాతు మైదానం అక్కడి నుంచి తిరిగి ఆస్పత్రి వరకు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శివప్రతీప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీఈఓ పోస్టులకు ఇంటర్వ్యూలు

నెల్లూరు(అర్బన్): వ్యవసాయశాఖ పరిధిలోని విస్తరణాధికారులు(ఎంపీఈఓ) పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జేసీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ఎంపీఈఓ పోస్టులు మొత్తం 16 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇందులో దివ్యాంగులకు కేటాయించిన పోస్టులు పక్కన పెట్టామన్నారు. మిగిలిన 11 పోస్టులకు 90 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ, మార్కుల ఆధారంగా ఎంపిక చేసి పోస్టులు ఇస్తామన్నారు.

అపోలోలో కిడ్నీ మార్పిడి విజయవంతం



మాట్లాడుతున్న డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి

నెల్లూరు(బారకాసు) : నగరంలోని అపోలో ఆస్పత్రిలో తొలిసారిగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను ఆ ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. వివరాలను మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎంవీ సురేష్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. కావలి మండలం, రుద్రకోట గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి ఎం.నాగార్జున(21)కు రెండు కిడ్నీలు చెడిపోయాయి. దీంతో అతను జీవితాంతం డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో అతడిని అపోలోకు తీసుకురాగా సురేష్‌కుమార్‌రెడ్డి వైద్య పరీక్షలు చేశారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలని డాక్టర్ నాగార్జున కుటుంబసభ్యులకు తెలియజేయగా అతడి అమ్మమ్మ రమణమ్మ కిడ్నీ దానం చేసేందుకు ముందుకు వచ్చింది. దీంతో ఈనెల 19వ తేదీన నాగార్జునకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆపరేషన్‌ను విజయవంతం చేసిన కిడ్నీ మార్పిడి కో–ఆర్డినేటర్ అనిత, యూరాలజిస్ట్ డాక్టర్ మహేష్‌బాబు, జనరల్ సర్జన్ డాక్టర్ రాజశేఖర్, యూనిట్ హెడ్ నవీన్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ శ్వేతరెడ్డిలకు ఆయన అభినందనలు తెలిపారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find
GENERAL ESSAYS, GENERAL KNOWLEDGE AND JOBS
www.sakshieducation.com

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy

Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఆ దేహం నలుగురికి జీవం పోసింది

- అవయవ దానం చేసిన రైతు
- బ్రెయిన్ డెడ్ వ్యక్తి నుంచి కిడ్నీ, కళ్లు సేకరణ
- విజయవంతమైన అవయవ సేకరణ శస్త్ర చికిత్స


వెంకటేశ్వర్లురెడ్డి కళ్లను సేకరించి తీసుకెళ్తున్న డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి బృందం


వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబసభ్యులు


బ్రెయిన్ డెడ్ అయిన వెంకటేశ్వర్లురెడ్డి (ఫైల్)

అతడో రైతు. మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆస్పత్రి పాలయ్యాడు. అతని బ్రెయిన్ డెడ్ అయ్యిందని తేల్చిన వైద్యులు అవయవ దానం విశిష్టతను అతడి కుటుంబ సభ్యులకు వివరించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నా ఆయన కుటుంబ సభ్యులు గుండెల్ని దిటవు చేసుకున్నారు. అతడి అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. రంగంలోకి దిగిన వైద్యులు హుటాహుటిన అతడి అవయవాలను సేకరించారు. వాటిని మరో నలుగురికి అమర్చి.. వారికి జీవం పోశారు. నెల్లూరు నగరంలో ఈ మహత్కార్యం చోటుచేసుకుంది.

నెల్లూరు (బారకాసు) : జిల్లాలోని విడవలూరు గ్రామానికి చెందిన బెజవాడ వెంకటేశ్వర్లురెడ్డి (46) వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. ఆయనకు ఆరుణతో వివాహమైంది. వారికింకా పిల్లలు కలగ లేదు. తనకున్న పొలాన్ని సాగు చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వెంకటేశ్వర్లురెడ్డికి ఆరు రోజుల క్రితం విపరీతమైన తలనొప్పి రావడంతో స్థానిక వైద్యుణ్ణి సంప్రదించి మందులు వాడాడు. అయినాతలనొప్పి తగ్గకపోగా మరింత తీవ్రమైంది. దీంతో రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం నెల్లూరులోని సింహపురి ఆస్పత్రిలో చేర్చారు. అతడికి వైద్య పరీక్షలు నిర్వహించగా వెంకటేశ్వర్లురెడ్డి తలలో రక్తం గడ్డ కట్టినట్టి తేలింది. అప్పటికే అతను కోమాలోకి వెళ్లిపోయాడు. తదుపరి పరీక్షలు నిర్వహించిన వైద్యులు వెంకటేశ్వర్లురెడ్డికి బ్రెయిన్ డెడ్ అయ్యిందని నిర్ధారించారు. ఈ విషయాన్ని అతని తల్లిదండ్రులు రామలింగారెడ్డి, శ్యామలమ్మ, భార్య అరుణ, అతని చెల్లెలు వాణికి తెలియజేశారు. అతని బ్రెయిన్ డెడ్ అయ్యిందని, శరీరంలోని మిగతా అవయవాలు పనిచేస్తున్నా.. వెంటిలేటర్‌ను తొలగిస్తే చనిపోతాడని వివరించారు. అవయవ దానం విశిష్టతను వారికి తెలియజెప్పారు. పుట్టెడు దుఃఖంలో మునిగిపోయిన వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబ సభ్యులు తేరుకుని.. అతని అవయవాలను దానం చేయడం వల్ల మరికొంత మందికి పునర్జన్మ లభించే అవకాశం ఉండటంతో తమ బిడ్డ అవయవాల వల్ల నలుగురికి ప్రాణదానం చేసినట్టు అవుతుందన్న ఉద్దేవంతో అవయవ దానానికి ముందుకొచ్చారు. దీంతో ఆస్పత్రి వైద్యులు జీవన్‌ధార సంస్థకు సమాచారం అందించారు.

శస్త్ర చికిత్స విజయవంతం

సోమవారం రాత్రి వెంకటేశ్వర్లురెడ్డిని అదే ఆసుపత్రిలోని ట్రాన్స్‌ప్లాంట్ విభాగానికి చేర్చారు. తిరుపతి నుంచి స్విమ్స్ వైద్య బృందం వచ్చి వెంకటేశ్వర్లురెడ్డి దేహం నుంచి అవయవాలను వేరు చేసే శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. అతని దేహం నుంచి కిడ్నీలు, కళ్లు వేరు చేశారు. ఒక కిడ్నీని తిరుపతి స్విమ్స్ వైద్యులు తీసుకెళ్లగా.. మరో కిడ్నీని సింహపురి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్న ఓ రోగికి అమర్చేందుకు ఇక్కడే భద్రపరిచారు. నేత్రాలను నగరంలోని డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి వైద్యులు సేకరించారు. గుండె, కాలేయంను సేకరించే సమయానికి అతనికి బీపీ క్షణం క్షణం తగ్గిపోతూ రావడంతో వాటి పనితీరు కూడా తగ్గిపోతూ వచ్చింది. అందువల్ల ఇతరులకు అమర్చేందుకు వీలుపడదన్న ఉద్దేశంతో వాటిని దేహం నుంచి వేరు చేయకుండానే అలానే వదిలేశారు. సింహపురి ఆస్పత్రి చైర్మన్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. అవయవ దానానికి అంగీకరించిన వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబ సభ్యులకు, జీవన్‌ధార సంస్థతో సమన్వయం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆసుపత్రి వైద్యులకు అభినందనలు తెలిపారు.

గిడుగు అడుగుజాడల్లో నడుద్దాం

ఇన్‌చార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డి


కలెక్టరేట్‌లో గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి జేసీ, డీఆర్వో

నెల్లూరు (అర్బన్) : తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన అడుగు జాడల్లో నడుద్దామని ఇన్‌చార్జి జెసీ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో గిడుగు జయంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడారు. రాజుల కాలంలో సంస్కృతం, ప్రాకృతం భాషలకు ప్రాధాన్యత ఇస్తూ సాధారణ ప్రజలకు అర్థంకాని పదజాలం వినియోగించేవారన్నారు. తర్వాతి కాలంలో చందస్సు పేరిట రకరకాల పదాలను ఉపయోగించేవారన్నారు. ఆ సమయంలో ప్రజలందరికీ అర్థమయ్యేలా వ్యవహారిక భాషను మాట్లాడిన గొప్ప మేధావి గిడుగు రామ్మూర్తి అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో పరిపాలనలో పూర్తిస్థాయిలో తెలుగును అమలుచేసే రోజులు రానున్నాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటసుబ్బయ్య, ఏఓ మధుసూదనశర్మ తదితరులు పాల్గొన్నారు.

పాలనా భాషగా అమలుచేయాలి

పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో పాలనా భాషగా తెలుగును తప్పనిసరిగా అమలుచేయాలని తెలుగుభాషోద్యమ సమితి డిమాండ్ చేసింది. సమితి ఆధ్వర్యంలో నెల్లూరు వీఆర్ ఐపీఎస్ సెంటర్‌లో మాతృభాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమితి గౌరవాధ్యక్షుడు చలంచర్ల భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వాలు తెలుగు భాషను మృత భాషగా మారుస్తున్నాయని విమర్శించారు. మేధోవికాసానికి మాతృభాషే కీలకమన్నారు. వీఆర్ కళాశాల తెలుగు విభాగాధిపతి డి.వీరాంజనేయులు మాట్లాడుతూ జీఓ నంబర్ 14ను వెంటనే రద్దు చేసి అన్ని మున్సిపల్ స్కూళ్లలో తెలుగు మీడియంను తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. వీఆర్ ఐపీఎస్ కళాశాల డైరెక్టర్ తనూజ, సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దెపూడి శ్రీనివాసులు, నాయకులు కొండమ్మ, సూర్యప్రకాష్‌రావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యుల సంఘం అధ్యక్షుడిగా వసంతరాయలు


నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న జేడీ

నెల్లూరు రూరల్ : జిల్లా పశువైద్యుల సంఘం (వెటర్నరీ అసిస్టెంట్స్ సర్జన్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వసంతరాయలు ఎన్నికయ్యారు. నెల్లూరులోని రైల్వేఫీడర్స్ రోడ్డులో ఉన్న జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కార్యాలయంలోని సెమినార్ హాల్‌లో మంగళవారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పశువైద్యుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ, నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సీవీ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రావణ్‌కుమార్, సహాయకార్యదర్శిగా అలీ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా జాయింట్ సెక్రటరీ రవీంద్రనాథ్ ఠాగూర్ పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వసంతరాయలు మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని చెప్పారు.

భవితకు హైటెన్షన్ ఆటంకం

- విద్యుత్ స్తంభం తొలగించాలని లేఖ రాసినా స్పందించని విద్యుత్ అధికారులు
- నిలిచిన బాల భవిత కేంద్ర నిర్మాణం


ఆగిన బాల భవిత కేంద్ర నిర్మాణం


నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌తో ఉన్న విద్యుత్ స్తంభం

నెల్లూరు(బారకాసు) : రూ.కోటి నిధులతో ప్రారంభించిన జిల్లా బాల భవిత కేంద్ర నిర్మాణం విద్యుత్ శాఖ అధికారుల కారణంగా ఆగిపోయింది. చిన్నారుల్లో పుట్టకతో వచ్చే లోపాలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమాన్ని 2013లో ప్రవేశపెట్టింది. దీని ద్వారా జిల్లాలోని చిన్నారుల్లో పుట్టకతో వచ్చే లోపాలను సరిదిద్దేందుకు నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్) ప్రాంగణంలో జిల్లా బాల భవిత కేంద్రాన్ని తాత్కాలికంగా ఏర్పాటుచేశారు. ఇందులో ఇరుకు గదులున్నాయి. దీంతో వైద్యులకు, వైద్య సిబ్బందికి, ఇక్కడికి చికిత్స కోసం వచ్చే చిన్నారులకు కొంత ఇబ్బందిగా ఉంది. ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నూతన భవనాన్ని నిర్మించేందుకు ఏడాది క్రితం రూ.కోటి మంజూరుచేసింది. ఈనిధులతో ఏపీ ఎంఎస్‌ఐడీసీ ప్రస్తుతం ఉన్న జిల్లా బాల భవిత కేంద్రం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కేంద్ర నిర్మాణ చర్యలు చేపట్టింది. అయితే ఈ నిర్మాణం కేవలం ఆగిపోయింది.

మూడువారాలు గడిచినా..

నిర్మాణం జరుగుతున్న స్థలంలో హైటెన్షన్ విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌తో కూడిన విద్యుత్ స్తంభం ఉంది. వాటిని తొలగిస్తేనే పనులు కొనసాగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీఎంఎస్‌ఐడీసీ వారు సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు మూడువారాల క్రితం లిఖితపూర్వకంగా తెలియజేసి అందుకు అవసరమైన డీడీ కూడా తీసి పంపించారు. ఇంతవరకు విద్యుత్ శాఖాధికారులు ఈవిషయంపై స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి సంబంధించిన భవన నిర్మాణమని తెలిసినా ఇలా చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

విద్యుత్ అధికారులు స్పందించాలి

భవన నిర్మాణం విషయంలో మా వైపు నుంచి ఎటువంటి లోపాలు లేవు. హైటెన్షన్ విద్యుత్ తీగలు అడ్డంగా ఉన్నాయి. విద్యుత్ శాఖాధికారులు స్పందించి వాటిని తొలగిస్తే పనులను పూర్తి చేసేందుకు సిద్ధం.

– సురేంద్రనాథ్, ఈఈ, ఏపీఎంఎస్ఐడీసీ

ఉత్తరక్రియలు



మా అభ్యున్నతికి
అహర్నిశలు కృషిచేసిన
మా ఇంటిదైవం
కీ॥శే॥ దొగ్గల వెంకటమ్మ గారు
(కీ॥శే॥ దొగ్గల పెంచలరెడ్డి గారి సతీమణి)
తేది: 30.08.2017 బుధవారం
ఉదయం 10 గంటలకు
నెల్లూరు, కొత్తూరు,
కావేరి నగర్‌లోని మా స్వగృహము
నందు పెద్దకర్మ జరుగును
కావున తెలియజేయడమైనది.

కీ॥శే॥ దొగ్గల వెంకటమ్మ
మరణం: 20.08.2017

ఇట్లు...
కుమారులు - కోడళ్ళు
దొగ్గల క్రిష్ణారెడ్డి - వినతి
దొగ్గల పెంచలరెడ్డి

మనమళ్ళు, మనమరాళ్ళు :
విజయ్, అజయ్, మహేష్, వెంకటేష్, దక్షత, విఘ్నత

కుమార్తె - అల్లుడు
మూరంరెడ్డి ధనలక్ష్మి - రామిరెడ్డి

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | బుధవారం | ఆగస్టు | 30 | 2017
సాక్షి

పేద గుండెకు రంధ్రం

- శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించిన వైద్యులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు


బాలిక వెంకటరమణమ్మ

వెంకటాచలం: రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబం. దంపతులిద్దరూ కూలీ పనులకు వెళ్లనిదే పూటగడవని పరిస్థితి. వీరి ఇద్దరి కుమార్తెల్లో ఒకరి గుండెకు రంధ్రం పడిందని చెప్పడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. మండల కేంద్రమైన వెంకటాచలానికి చెందిన గురకల పాపయ్య, పద్మది నిరుపేద గిరిజన కుటుంబం. భూమి లేకపోవడంతో వీరు నిత్యం కూలీ పనులకెళ్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఒక్కపూట పనిలేకపోయినా అప్పు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి. పాపయ్య పెద్ద కుమార్తె వెంకటరమణమ్మ(5)కు రెండు నెలల నుంచి ఆరోగ్యం సక్రమంగా లేదు. పాపయ్య స్థానికంగా ఉన్న మందుల దుకాణానికి వెళ్లి మందులను కొనుగోలు చేసి మింగించేవారు. అయినా చిన్నారికి తగ్గకపోవడంతో గ్రామానికి చెందిన కొందరి వద్ద అప్పుచేసి నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. గుండెకు రంధ్రం పడిందని శస్త్ర చికిత్స చేయించాలని అక్కడి వైద్యులు సూచించారు. విషయం తెలుసుకున్న కొందరు స్థానికులు ఆరోగ్యశ్రీ ద్వారా బాలికకు వైద్యం చేయించాలని సూచించారు. దీంతో నెల క్రితం వెంకటరమణమ్మను హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా, వైద్యపరీక్షలు చేసి పంపారు. రూ.50 వేలకు మందుల ద్వారా వైద్యం చేస్తామని, అన్నీ సిద్ధమైన తర్వాత తెలియజేస్తామని పంపారు. ప్రస్తుతం వెంకటరమణమ్మను తల్లిదండ్రులు వెంకటాచలానికి తీసుకొచ్చారు. గుండెకు పడిన రంధ్రానికి శస్త్ర చికిత్స చేయించే స్తోమత వెంకటరమణమ్మ తల్లిదండ్రులకు లేదు. సాయం చేయాలనుకునే దాతలు 79956 41853 నంబర్‌ను సంప్రదించాలని బాధితులు కోరుతున్నారు.

కొలువుల నెలవు చెరువుపల్లి

- అధిక కుటుంబాల్లో ప్రభుత్వోద్యోగులు
- చదువుల్లో చైతన్యం


జీ చెరువుపల్లి గ్రామం

జీ చెరువుపల్లి (ఉదయగిరి): ఉదయగిరి మండలంలోని ఓ కుగ్రామం గంగులరాజు చెరువుపల్లి. ఈ గ్రామం మండల కేంద్రం నుంచి సక్రమమైన రోడ్డు సౌకర్యానికి నోచుకోలేదు. కనీస వసతులు కరువైనా పిల్లలను చదివించి వృద్ధిలోకి తీసుకురావాలన్న తపన ఆ గ్రామస్తుల మనస్సుల్లో 30 ఏళ్ల క్రితమే పడింది. ఫలితంగా ప్రస్తుతం ఆ గ్రామంలోని ఎక్కువ కుటుంబాల్లో ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. చుట్టుపక్కల పల్లెలు కరువు బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కినా, ఈ పల్లెలో మాత్రం సమస్య అంతా తీవ్రంగా లేదు. నెలసరి వచ్చే జీతాలతో కుటుంబాలు సాఫీగా నడుస్తున్నాయి. మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా ఉంటూ స్ఫూర్తిని నింపే యత్నం చేస్తోంది.

45 మంది ప్రభుత్వోద్యోగులు

చెరువుపల్లిలో మొత్తం 70 కుటుంబాలు ఉంటాయి. వీరిలో బీసీలే అధికం. వీరిలో కూడా రాజు కుటుంబాలే అధికం. ఈ కుటుంబాలకు చెందిన వారే ఎక్కువ మంది ప్రభుత్వోద్యోగాల్లో కొలువుదీరారు. ఆ చిన్న పల్లెలో సుమారు 40 కుటుంబాలకు చెందిన 45 మంది వరకు ప్రభుత్వోద్యోగులు ఉండటం అంతా సులువైన విషయం కాదు. దీని వెనుక ఆ కుటుంబపెద్దల కృషి, కష్టం ఎంతో దాగి ఉంది. 15 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో కరువు తరచూ దోబూచులాడుతూ పంటలు పండక వ్యవసాయాధారిత కుటుంబాలు ఆర్థికంగా కుదేలయ్యాయి. ఈ పరిణామం గ్రామస్తులను ఆలోచనలో పడేసింది. పిల్లల భవిష్యత్తు మారాలంటే చదువొక్కటే మార్గమని గ్రహించారు. అప్పటికే ఆ గ్రామంలో ఒకరిద్దరు ఉద్యోగుల మెరుగైన పరిస్థితులను గమనించి పిల్లలను చదవించడం ప్రారంభించారు. క్రమేణా ఆ గ్రామంలో 40 మందికి పైగా ప్రభుత్వోద్యోగాలను సాధించారు. ఎక్కువ మంది విద్య, వ్యవసాయ, ఆరోగ్య, విద్యుత్ రంగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఉన్నత కొలువులు సాధించాలనే తపన ఆ పల్లె యువతలో కనిపిస్తోంది.

ఉన్నత స్థితికి విద్య ఒక్కటే మార్గం



మెరుగైన విద్య ద్వారా ఉన్నత స్థితికి చేరవచ్చు. దీనికి మా గ్రామమే నిదర్శనం. ఇక్కడ అనేక కుటుంబాల్లో ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అనేక మంది యువకులు ఉన్నత కొలువుల కోసం సాధన చేస్తున్నారు. మా నాన్న ఉపాధ్యాయుడు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయుడినయ్యాను.

– నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు

పెద్దల కష్టమే మాలో మార్పు తెచ్చింది




వర్షాల్లేక పంటలు పండక మా పెద్దలు ఎంత కష్టపడింది కళ్లారా చూశాం. వ్యవసాయంతోనే భవిష్యత్తు లేదని గ్రహించాం. మా పెద్దల ఆలోచనలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగాలను సాధించాం.

– పెంచలరాజు, ప్రభుత్వోద్యోగి

సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం

- నేత్రదానంపై పెరుగుతున్న అవగాహన
- నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభం



నెల్లూరు(బారకాసు): సర్వేంద్రియానాం నయనం ప్రధానం.. నిజమే..చూపు లేకుంటే జగమే లేదు. అలాంటి చూపును మరణానంతరం సైతం సజీవంగా ఉంచేదే నేత్రదానం. ఇటీవలి కాలంలో అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అవయవదానాల్లో 70 శాతం వరకు సక్సెస్ రేటు నేత్రదానానికి ఉంది. ఒక్క నేత్రదానంతో కనీసం నలుగురికి చూపునివ్వవచ్చు. ఈ నెల 25 నుంచి 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గానూ సెప్టెంబర్ 8 వరకు అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నామని ప్రముఖ నేత్ర వైద్యురాలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ అధికారి మంజులమ్మ వివరించారు.

➡ ఐదేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం నేత్రదానం చేసేవారి సంఖ్య బాగా పెరిగింది. అప్పట్లో 15 నుంచి 20 నేత్రాలను సేకరించగలిగితే ఇప్పుడు 40 నుంచి 60 వరకు సేకరించగలుగుతున్నారు.

పాటించాల్సిన జాగ్రత్తలు

- నేత్రదానం చేయాలనుకునే వారి కుటుంబసభ్యులు ఆలస్యం చేయకుండా వ్యక్తి మరణించిన వెంటనే నేత్ర సేకరణ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందించాలి.
- మృతదేహం ఉంచిన గదిలోని ఫ్యాన్‌ను ఆపేయాలి.
- మృతుని రెండు కళ్లను మూసి ఉంచాలి.
- మూసి ఉంచిన కళ్లపై రుమాలు పరిచి దానిపై ఐసు ముక్కలను ఉంచాలి.
- మృతుని తల కింద రెండు తలగడలను ఉంచి ఎత్తుగా ఉండేలా చూడాలి. దీనివల్ల కన్ను పొడిబారదు.

సేకరించేదిలా..

- మరణించిన ఆరు గంటల్లోపు నేత్ర సేకరణకు వీలవుతుంది.
- నేత్రాల నుంచి కార్నియా పొరను మాత్రమే తొలగించి భద్రపరుస్తారు. ఆ సమయంలో ఐదు నుంచి 10 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు.
- ఏ వయస్సు వారైనా, కళ్లద్దాలు ధరించిన వారైనా, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు ఉన్నవారు, క్యాటరాక్ట్(శుక్లాలు) ఉన్న వారు కూడా నేత్రాలను దానం చేయవచ్చు.
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు(ఎయిడ్స్, కేన్సర్, హెపటైటిస్, రేబిస్, సిఫిలిస్) నేత్రదానానికి అనర్హులు.
- అంతిమ సంస్కారాలకు నేత్రదానం వల్ల ఎలాంటి ఆటంకం, ఆలస్యం జరగదు.
- మృతదేహం ఇంటి వద్ద, ఆస్పత్రి, మార్చురీ, శ్మశానంలో ఎక్కడ ఉన్నా నేత్ర సేకరణ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే చేరుకొని కంటి కార్నియా పొరను సేకరిస్తారు.
- నేత్రదాన వాగ్దాన పత్రంపై సంతకం చేయకపోయినా నేత్ర దానం చేయవచ్చు.
- నేత్రదాన గ్రహీత వివరాలను గోప్యంగా ఉంచుతారు.
- మహోన్నతమైన ఈ దానానికి గుర్తింపుగా నేత్రదాత కుటుంబానికి ఐ బ్యాంక్ నుంచి ప్రశంసపత్రం అందుతుంది.

వాగ్దాన పత్రమివ్వాలి

- మరణానంతరం తన నేత్రాలను దానం చేయడానికి జీవించి ఉన్నప్పుడే అంగీకార పత్రమివ్వాలి.
- నేత్ర సేకరణ కేంద్రాల్లో వాగ్దాన పత్రాలను ఉచితంగా ఇస్తారు.
- వాగ్దాన పత్రం పూర్తి చేసి సంతకం చేసి నేత్ర సేకరణ కేంద్రానికి అందించిన వెంటనే నేత్ర దాతకు గుర్తింపుకార్డు ఇస్తారు. ఆ కార్డును నేత్రదాత ఎప్పుడూ తన వద్దనే ఉంచుకోవాలి.
- నేత్రదాన ప్రతిజ్ఞ చేసిన ఇంట్లో ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి.

ఐ కలెక్షన్ సెంటర్లు
నెల్లూరు నగరం: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, మోడరన్ ఐ హాస్పిటల్, పొగతోట.

ప్రతిభకు పురస్కారం

- 165 మందికి ఎస్ఎస్ఎఫ్ ప్రోత్సాహకాల ప్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఏటా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అందజేసే సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ అవార్డులను ఈ ఏడాది 165 మందికి ప్రదానం చేశారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నుంచి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబర్చిన వివిధ క్రీడాకారులకు అందజేసే సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఏపీ టూరిజం హరిత హోటల్లో మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్డీఓ రమణయ్య మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని అందిపుచ్చుకొని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నూతన క్రీడా విధానాలవల్ల గ్రామీణస్థాయిలో ప్రతిభను గుర్తించే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. అనంతరం సెట్నల్ సీఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. చిన్న దేశాలు విశ్వక్రీడావేదికపై పతకాలను సాధిస్తున్నాయని, విశాలమైన భారతదేశం అత్యుత్తమ పతకాలను సాధించాల్సి ఉందన్నారు. గ్రామీణస్థాయి నుంచే క్రీడల్లో ప్రవేశం ఉండటం వల్ల ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. బ్యాడ్మింటన్ కోచ్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ..స్వచ్ఛందంగా క్రీడాకారులను ప్రోత్సహించడం రాష్ట్రంలో మరెక్కడా లేదని కితాబిచ్చారు. స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ.. ఏటా క్రమం తప్పకుండా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేయడం సంతోషంగా ఉందని, రానున్న క్రీడా సంవత్సరంలో గ్రామీణ స్థాయిలో ప్రతిభగల క్రీడాకారులు, వారికి శిక్షణ ఇచ్చిన గురువులను సన్మానిస్తామని వెల్లడించారు. ఏ క్రీడకు చెందిన క్రీడాకారులకు ఏ స్థాయిలో అవసరమయ్యే ఆర్థిక, సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. టోర్నీల నిర్వహణ, క్రీడాకారులకు అవసరమయ్యే పరికరాలను అందిస్తామని తెలిపారు. అనంతరం 135 మంది క్రీడాకారులు, వారికి శిక్షణ ఇచ్చిన 30 మంది గురువులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వెటరన్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పసుపులేటి రామ్మూర్తి, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, ఓబిలి రవిచంద్ర, ఫౌండేషన్ సభ్యులు వెంకట్రావ్, ప్రసాద్‌రావు, పబ్బిశెట్టి శ్రీనివాసులు, సరాబు సుబ్రహ్మణ్యం, పూడిపర్తి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాలను అందుకున్న క్రీడాకారులతో నిర్వాహకులు

ఉత్సాహంగా పోటీలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవ సందర్భంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, హాకీ విభాగాల్లో 16 ఏళ్లలోపు బాలబాలికలకు ఆటల పోటీలను నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ – 2 వెంకటసుబ్బారెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. తొలుత ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి బొల్లినేని హాస్పిటల్ వరకు, అక్కడి నుంచి స్టేడియం వరకు క్రీడాకారులతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని జేసీ – 2 ప్రారంభించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విజేతలు..

- హాకీ బాలుర విభాగంలో విజేతగా గూడూరు జట్టు, రన్నర్స్‌గా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం జట్టు నిలిచాయి.
- బాలికల విభాగంలో విజేతగా జెడ్పీ హైస్కూల్ వెల్లంటి, రన్నర్స్‌గా ధ్యాన్‌చంద్ హాకీ క్లబ్, వెల్లంటి.
- కబడ్డీ బాలుర విభాగంలో విన్నర్స్‌గా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం జట్టు, రన్నర్స్‌గా లేగుంటపాడు జట్టు నిలిచింది.
- బాలికల విభాగంలో విన్నర్స్‌గా కొత్త కోడూరు జట్టు, రన్నర్స్‌గా ఆమంచర్ల జట్టు నిలిచాయి.
- వాలీబాల్ బాలుర విభాగంలో విన్నర్స్‌గా లేగుంటపాడు జట్టు, రన్నర్స్‌గా వెంకటగిరి జట్టు నిలిచాయి.
- బాలికల విభాగంలో విన్నర్స్‌గా కొత్తవంగల్లు జట్టు, రన్నర్స్‌గా కొత్తకోడూరు జట్టు నిలిచాయి.


తలపడుతున్న హాకీ జట్లు


హోరాహోరీగా కబడ్డీ పోరు

మొక్కుబడిగా ముగించారు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ తూతూమంత్రంగా నిర్వహించింది. ఉదయం ర్యాలీని సెట్నల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం 16 ఏళ్లలోపు బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, హాకీ పోటీలను నిర్వహించారు. క్రీడాకారులు, క్రీడాసంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌ల మధ్య సమన్వయ లోపంతో క్రీడాస్ఫూర్తి లోపించింది. మైదానాలు అనువుగా లేకపోవడంతో ఫుట్‌బాల్ కోర్టులో నిర్వహించాల్సి వచ్చింది. మూడు విభాగాల్లో వచ్చిన మూడు, నాలుగు జట్లతో పోటీలను నిర్వహించి చేతులు దులుపుకొన్నారు. హాకీలో ఒక జట్టులో ఐదుగురే క్రీడాకారులు ఉండటం చెప్పుకోదగ్గ విషయం. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ పేరుతో జరిగే పోటీల్లో ఐదుగురితో జట్టును ఏర్పాటుచేయడం, టెన్నిస్ కోర్టు అంత కోర్టులో హాకీ పోటీలను నిర్వహించడంపై అర్థం కాక హాకీ అభిమానులు మిన్నకుండిపోయారు. ఒక్క రోజు ముందు ప్రకటన ఇచ్చి జట్లను నమోదు చేసుకోవాలని డీఎస్‌ఏ చెప్పడం మొదలుకొని ఆటలను జరిపామంటే జరిపామనే చందంగా ముగించారు. కోట్లు పెట్టి మరమ్మతులు చేయించిన స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపునీరు ప్రతి మైదానంలో ఉండటం ఆటల నిర్వహణకు ఇబ్బందికరంగా మారింది.

ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు

నెల్లూరు సిటీ: నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సుధ ఆధ్వర్యంలో మంగళవారం ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బెయిల్ తీసుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. జైల్లో వసతులను ఆరాతీశారు. జైలర్ జయరామిరెడ్డి, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధ



కనులపండువగా విఘ్నేశ్వరుడి కల్యాణోత్సవం

నెల్లూరు(బృందావనం) : స్థానిక పప్పులవీధిలోని శ్రీసిద్ధివిఘ్నేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీసిద్ధివిఘ్నేశ్వర కల్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి కనులపండువగా జరిగింది. వేదపండితులు, ఆలయ అర్చకులు మాచవోలు రాజశేఖరశాస్త్రి, మాచవోలు కోటేశ్వరశర్మల ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారు గజవాహనంపై సర్వాలంకారశోభితులై నగరోత్సవం చేశారు.